

విత్తనాల దుకాణాలను తనిఖీ చేస్తున్న ఎస్ఐ మహిపాల్‌రెడ్డి, ఏవో లావణ్య

## విత్తన దుకాణాలు తనిఖీ

**నర్సాపూర్ మే, 31, ప్రభాతవార్త :** శివ్వంపేటలో శుక్రవారం ఎరువుల, విత్తనాల దుకాణాలను అధికారులు ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా వారు ఎరువుల,విత్తనాలను దుకాణాలను శివ్వంపేట మండల వ్యవసాయాధికారి లావణ్య, ఎస్ఐ మహిపాల్‌రెడ్డి తనిఖా చేశారు. ఈ దుకాణాల్లో నిల్వ ఉన్న ఎరువులను, విత్తనాలను వారు పరిశీలించారు. అనంతరం స్టాక్ రిజిస్టర్‌ను తనిఖీ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ నకిలీ ఎరువులను, నరిలీ విత్తనాలు విక్రయిస్తే చట్టపరంగా కఠిన చర్యలు తీసుకుంటామన్నారు. రైతులకు ఎరువులు, విత్తనాలు విక్రయిస్తే తప్పని సరిగా రశీదులు ఇవ్వాలని దుకాణ యజమానులకు సూచించారు.





మెదక్ | సంగారెడ్డి | సిద్దిపేట

వార్త



## ఏడుపాయల ఇఒగా డిసి వినోద్‌రెడ్డి ?

**పాపన్నపేట, మే 31, ప్రభాతవార్త:**

ప్రసిద్ధ పుణ్యక్షేత్రమైన ఏడుపాలయ వనదుర్గా భవానిమాత ఆలయ కార్యనిర్వహణ అధికారి (ఈఓ)గా డిప్యూటీ కమిషనర్ వినోద్‌రెడ్డిని నియమిస్తూ రాష్ట్ర దేవాదాయ ధర్మాదాయ శాఖ కమిషనర్ ఉత్తర్వులు జారీచేసినట్లు విశ్వసనీయంగా తెలిసింది. దేవాదాయ ధర్మాదాయ శాఖ ప్రధాన కార్యాలయంలో డిప్యూటీ కమిషనర్‌గా విధులు నిర్వహిస్తున్న వినోద్‌రెడ్డిని ఏడుపాయలకు బదలీ చేసినట్లు తెలుస్తోంది. వినోద్‌రెడ్డి గతంలో బాసర పుణ్యక్షేత్రం, సికింద్రాబాద్ గణేష్ దేవాలయం కార్యాలయాల్లో విధులు నిర్వహించి ఉత్తమ అడ్మినిస్ట్రేట్ అధికారిగా ప్రశంసలు అందుకున్నారు. ఏడుపాయల ఆలయ ఈఓ మోహన్‌రెడ్డి పదవీ విరమణ పొందడటంతో ఏఉపాయల గ్రేడ్ వన్ ఈఓగా డిప్యూటీ కమిషనర్ స్థాయి వినోద్‌రెడ్డిని ప్రభుత్వం నియమించినట్లు తెలుస్తోంది. కొండగట్టు మహా జాతర జరుగుతున్న దృష్ట్యా జాతర ప్రత్యేక అధికారిగా వినోద్‌రెడ్డి విధులు నిర్వహిస్తున్నారు. కొండగట్టు జారత ముగిసాక వినోద్‌రెడ్డి ఏడుపాలయ ఈఓగా బాధ్యతలు చేపట్టే అవకాశాలు ఉన్నాయి.

### జూన్ 2 నుంచి 17వ తేదీ వరకు
## సిటీ పోలీసు యాక్టు అమలు : సిపి అనురాధ

**సిద్దిపేట, ప్రభాతవార్త ప్రతినిధి :**

సిద్దిపేట పోలీసు కమిషనరేట్ పరిధిలో జూన్ 2 నుంచి 17 వరకు సిటీ పోలీసు యాక్టు అమలు చేయడం జరుగుతుందని సీపీ డా॥అనురాధ తెలిపారు. కమిషనరేట్ పరిధిలో ఎలాంటి ధర్నాలు, ర్యాలీలు, రాస్తారోకోలు, సభలు, సమావేశాలు నిర్వహించారాదన్నారు. సభలు, సమావేశాలు, ర్యాలీలు, రాస్తారోకోలు నిర్వహించదలుచుకుంటే ముందుగా పోలీసు అధికారుల అనుమతి తీసుకోవాలన్నారు. బంద్‌ల పేరిట వివిధ కారణాలను చూపుతూ బలవంతంగా వివిధ సంస్థలు, కార్యాలయాలను మూసి వేయాలని ఒత్తిడి, బెదిరింపులకు గురి చేసే వారిపై చట్టపరంగా చర్యలు తీసుకోవడం జరుగుతుందన్నారు. శాంతిభద్రతల పరిరక్షణకు నిరంతరం శ్రమిస్తున్న పోలీసులకు అన్ని వర్గాల ప్రజలు సహకరించాలన్నారు. డిజె సౌండ్‌పై సైతం నిషేదం ఉందన్నారు.

## పనులు నాణ్యత ప్రమాణాలు కలిగి ఉండాలి
### చీఫ్ ఇంజనీర్ అనీల్‌కుమార్



కుకునూరుపల్లి పాఠశాలలో పనులను పరిశీలిస్తున్న అధికారులు

**కొండపాక, మే 31, ప్రభాతవార్త :** అమ్మ ఆదర్శ కమిటీల ఆధ్వర్యంలో పాఠశాలల్లో చేపట్టిన పనులు పది కాలాలపాటు నాణ్యతో ఉండేల చూడాలని చీఫ్ ఇంజనీర్ అనీల్‌కుమార్, డిప్యూటీ ఇంజనీర్ మక్బూల్ ఎఈ రాజుగౌడ్‌కు సూచించారు. శుక్రవారం కుకునూరుపల్లి ఉన్నత పాఠశాలలో జరగుతున్న పనులను పరిశీలించారు. పాఠశాలలు పునర్ ప్రారంభం నాటికి పనులు పూర్తి కావాలన్నారు. విద్యార్థులకు తాగునీటి వసతి, విద్యుత్ సౌకర్యం, టాయిలెట్స్ తదితర పనులను త్వరగా పూర్తి చేయాలని తెలిపారు. విద్యార్థులకు అసౌకర్యం కలుగకుండా ఉండాలని పేర్కొనానరు. కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు సత్తయ్య, అమ్మ అదర్శ పాఠశాల కమిటీ చైర్మన్ నవనీత తదితరులు పాల్గొన్నారు.

## డిసిసి ఎస్సీ సెల్ విభాగం జిల్లా కార్యదర్శిగా రాజేష్



రాజేష్‌కు నియామకం పత్రాన్ని అందిస్తున్న దృశ్యం

**చిన్నకోడూరు, మే 31, ప్రభాతవార్త :** మండల పరిధిలోని ఇబ్రాహీం నగర్‌కు చెందిన పొన్నాల రాజేష్‌ను డీసీసీ ఎసీ స్ర సెల్ విభాగం జిల్లా కార్యదర్శిగా నియామకం అయ్యారు. ఈమేరకు శుక్రవారం డీసీసీ ఎస్సీ సెల్ విభాగం అధ్యక్షులు విజయ్‌కుమార్, డీసీసీ ప్రధాన కార్యదర్శి మీసం నాగరాజు చేతుల మీదుగా నియాకం పత్రాన్ని అందజేశారు. ఈ సందర ్భంగా డీసీసీ జిల్లా ప్రధాన కార్యదర్శి మీసం నాగరాజు మాట్లాడుతూ పార్టీని బలోపేతం చేయడానికి కృషి చేయాలన్నారు. రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ జెండా ఎగరవేయడమే లక్ష్యంగా ముందుకు సాగుదామన్నారు. సిఎం రేవంత్‌రెడ్డి అమలు చేస్తున్న సంక్షేమ పథకాలను అర్హులైన నిరుపేదలకు అందేలా చూద్దామన్నారు. తనపై నమ్మకంతో పదవి అప్పగించిన పదవి రావడానికి సహకరించిన మంత్రి దామోదరరాజనర్సింహ, టీపీసీసీ వర్కింగ్ ప్రెసిడెంట్ జగ్గారెడ్డి, జిల్లా ఎస్సీ సెల్ విభాగం అధ్యక్షులు విజయ్‌కుమార్, చిన్నకోడూరు మండల అధ్యక్షులు మీసం మహేందర్‌యాదవ్‌లకు నూతనంగా నియమితులైన రాజేష్ కృతజ్ఞతలు తెలిపారు. అనంతరం రాజేష్‌ను ఘనంగా సత్కరించారు. కార్యక్రమంలో నాయకులు సందబోయిన పర్శరాం, కోరిమి రాజు,గణేష్, కొమ్ము ప్రశాంత్, జక్కుల నాగరాజు, గుంజ రాజేందర్, మెట్ల అజయ్, శ్రీనివాస్‌రెడ్డి, కొమ్ము రాజు పాల్గొన్నారు.

## 3 నుంచి మండలంలో 'బడిబాట'

**ఝరాసంగం, మే 31,ప్రభాతవార్త:** జూన్ 3వ తేదీనుంచి 19వ తేదీ వరకు బడిబాట కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు ఎంపిడిఓ సుధాకర్ అన్నారు. శుక్రవారం ఝరాసంగంలో మండల అధికారులతో కమిటి ఏర్పాటుచేసి పంచాయతీ కార్యదర్శులు, ఈవో, అంగన్‌వాడి టీచర్‌లతో సమన్వయ సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఎంపిడిఓ సుధాకర్ మాట్లాడుతూ జూన్ 1న గ్రామ పంచాయతీ ప్రత్యేక అధికారి, కార్యదర్శి, ప్రధానోపాధ్యాయులు, అంగన్‌వాడి వర్కర్, మహిళా సంఘాల ఆధ్వర్యంలో గ్రామస్థాయి కమిటీలు ఏర్పాటు చేసుకుని బడిబాట షెడ్యూల్‌ను తయారు చేసుకోవాలని సూచించామన్నారు. 3న విఓలలో సమావేశం ఏర్పాటు చేసి పిల్లలను ప్రభుత్వ పాఠశాలలో చేర్పించడం కోసం ప్రతిజ్ఞచేయాలన్నారు. 4న ఇంటింట స్కూల్ వయసుగల పిల్లన్ని పాఠశాలలో నమోద చేయించాలన్నారు. 5 నుంచి 10తేదీ వరకు డోర్ టు డోర్ స్కూల్ వయసు గల పిల్లలను స్కూల్‌లో చేర్పించే కార్యక్రమం చేపట్టనున్నామన్నారు. 11న గ్రామసభలు ఏర్పాటుచేసి ప్రభుత్వ పాఠశాలల్లో పిల్లలను చేర్పాంచాలి. ప్రభుత్వ పాఠశాలల ఆవశ్యక తెలియ చేయాలి. 12న ప్రతి పాఠశాలను పూలతో అలంకరించి, పాఠశాల ఆవరణలో రంగోలి వంటి కార్యక్రమాలు నిర్వహించాలన్నారు. 13న పాఠశాలలో క్విజ్ లాంటి పోటీలు నిర్వహించి పిల్లలను బడికి వచ్చే విధంగా చూడాలన్నారు.14న సామూహిక అక్షరాభ్యాసం నిర్వహించాలన్నారు. బాల సభను ఉన్నత పాఠశాలలో నిర్వహించాలన్నారు. 15న ఎడ్యూకేషన్ డేను, బాలికల చదువుల దినంగా జరుపుకోవాలన్నారు. 18న క్లాస్‌రూలలో డిజిటల్ అవేర్‌నెస్, ప్లాంటేషన్ నిర్వహించాలన్నారు. 19న క్రీడ దినోత్సవంను నిర్వహించాలని ఎంఈఓ సూచించారు. కార్యక్రమంలో ఏపిఎం బాలకృష్ణ, అధికారులు మల్లేశం, సుజాత, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.



బడిబాట విజయవంతానికి సూచనలుచేస్తున్న ఎంపిడిఓ సుధాకర్

# రైతులకు విత్తనాలు అందేలా చర్యలు తీసుకోవాలి

### మెదక్ జిల్లా కలెక్టర్ రాహుల్‌రాజ్

**టేక్మాల్, మే 31, ప్రభాతవార్త:**

మండలంలో మెదక్ జిల్లా కలెక్టర్ రాహుల్‌రాజ్ శుక్రవారం ఆయా శాఖల పనితీరును ఆకస్మికంగా తనిఖీలు చేశారు. మండల పరిధిలోని సాలోజిపల్లి గ్రామంలో పాఠశాలలో అమ్మ ఆదర్శ పాఠశాలలో జరుగుతున్న మైనర్ పనులను పర్యవేక్షించారు. పనులను త్వరగా పూర్తి చేయించాలని జిల్లా విధ్యాశాఖ అధికారి నర్సింలును ఆదేశించారు. జూన్ నెల 3వ తేదీ నుంచి నిర్వహించే బడిబాట కార్యక్రమాన్ని సమిష్టి కృషితో విజయవంతం చేయాలన్నారు. టేక్మాల్ ఆగ్రోస్ కేంద్రంలో ఏర్పడిన విత్తనాల కొరతను గుర్చి రైతులు కలెక్టర్‌కు వివరించారు. అందుకు ఆయన స్పందిస్తూ రైతులకు ఆవసరమగు విత్తనాలు అందించేలా చర్యలు తీసుకోవాలని వ్యవసాయాధికారి రాంప్రసాద్‌కు చెప్పారు. అనంతరం సాలోజిపల్లి ఐకెపి కేంద్రం వద్ద నిల్వ ఉన్న ధాన్యాన్ని వెంటనే తరలించేలా చర్యలు తీసుకోవాలని తహసీల్దార్ కృష్ణకు చెప్పారు. రైస్ మిల్లర్లకు ధాన్యం తరలించి రైతులకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా చూడాలన్నారు. కార్యక్రమంలో ఎండిపిఓ రియాజోద్దీన్, ఆర్ఐ శ్రీకాంత్, ఐకెపి ఎపియం రామకృష్ణ, డిఇ శ్రీనివాస్, ఎఇ గోపాల్, శ్రీకాంత్, శివరాజ్ పాల్గొన్నారు.



టేక్మాల్ మండల సమస్యలను అడిగి తెలుసుకుంటున్న జిల్లా కలెక్టర్ రాహుల్‌రాజ్

## నేడు హనుమాన్ జయంతి ఉత్సవాలు

**నర్సాపూర్, మే 31, ప్రభాతవార్త :**

జూన్ 1వ తేదీన నర్సాపూర్‌లోని బస్టాండ్ హనుమాన్ ఆలయంలో హనుమాన్ జయంతి ఉత్సవాలను నిర్వహి స్తున్నట్లు పూజారి వేద పండితులు గౌడిచర్ల హరిప్రసాద్‌శర్మ తెలిపారు. శ్రీ ప్రసన్నాంజనేయ స్వామికి శనివారం ఉదయం గణపతి పూజ, గురు ప్రార్థన, అష్టోత్తర శత కలశార్చన 108 లీటర్ల నారికేళ జలం(కొబ్బరి నీళ్ళ) తో అభిషే కం, చందన లేపనం, అలంకరణ,హనుమాన్ చాలీసా పారాయణం, హారతీ వంటి కార్యమ్రాలతో పాటు ప్రత్యేక పూజలు నిర్వహిస్తామని తెలిపారు. కాగా మధ్యాహ్నం అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు తెలిపారు. అదేవిధంగా సాయంత్రం పల్లకి సేవ ఊరేగింపు అనంతరం భజన కార్యక్రమాలు ఉంటాయని హరిప్రసాద్‌శర్మ తెలిపారు. భక్తులు ప్రజలు అధిక సంఖ్యలో తరిలి వచ్చి శ్రీప్రసన్నాంజనేయస్వామి కృపకు పాత్రులు కావాలని కోరారు.

## రైలు కింద పడి గుర్తు తెలియని వృద్ధుడి మృతి

**జహీరాబాద్, మే 31, ప్రభాతవార్త:** గుర్తు తెలియని వృద్ధుడు (60) రైలు కిందపడి ఆత్మహత్య చేసుకున్న సంఘటన జహీరాబాద్ రైల్వే 1వ ప్లాట్‌ఫాంలో చోటు చేసుకుంది. వికారాబాద్ రైల్వే కానిస్టేబుల్ దీపక్ కథనం ప్రకారం.. మృతుడి శరీరంపై ముదురు ఎరుపు రంగు ఫుల్ షర్ట్, ముదురు బూడిదరంగు ప్యాంటు, కుడిపక్క ఎముకలపై ఒక పుట్టుమచ్చ, ఛాతి ఎడమ వైపున ప్రేమ చిహ్నమైన పచ్చబొట్టులు ఉన్నాయన్నారు. మృతదేహాన్ని వికా రాబాద్ ప్రభుత్వ ఆసుపత్రి మార్చురీలో ఉంచామని, అక్కడ 3 రోజులు ఉంచుతామన్నారు. మృతుడిని గుర్తించిన వ్యక్తులు వికారాబాద్ రైల్వే పోలీసు స్టేషన్ 8712658587కు సమాచారం అందించాలని కానిస్టేబుల్ తెలిపారు.



పదవి విరమణ పొందిన ఎస్ఐని సన్మానిస్తున్న సీపీ అనురాధ

## పదవీ విరమణ పొందిన ఎస్ఐకి ఘనంగా వీడ్కోలు

**సిద్దిపేట అర్బన్, మే 31, ప్రభాతవార్త :** పోలీసుశాఖలో కానిస్టేబుల్ నుంచి ఎస్ఐ వరకు 40 యేండ్లు సర్వీస్ పూర్తి చేసుకొని శుక్రవారం పదవి విరమణ పొందిన టాస్క్‌ఫోర్స్ విభాగం ఎస్ఐ క్యాతం లక్ష్మణ్‌ను సీపీ కార్యాలయంలో ఘనంగా వీడ్కోలు పలికారు. ఈ సందర ్భంగా పదవీ విరమణ పొందిన ఎస్ఐ క్యాతం లక్ష్మణ్‌ను సీపీ డా॥అనురాధ అభినందించి సన్మాన పత్రం, మెమొంటోను అందజేసి శాలువాతో సత్కరించారు. అత్యవసరమైనప్పుడు పదవీ విరమణ పొందిన పోలీసు అధికారుల సేవలు వినియోగించుకుంటామని సీపీ తెలిపారు. కార్యక్రమంలో అడిషనల్ డీసీపీ మల్లారెడ్డి, టాస్క్‌ఫోర్స్ ఏసీపీ రవీందర్, తెలంగాణ రాష్ట్ర పోలీసు సంఘం ఉపాధ్యక్షులు రవీందర్‌రెడ్డి, కుటుంబ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# నిధులు లేవ్... విధులు నిర్వర్తించలేం

**జగదేవ్‌పూర్, మే 31 (ప్రభాతవార్త):**

గ్రామ పంచాయతీల్లో నిధులు లేక నిర్వహణ భారమై విధులు నిర్వర్తించలేమని మండల పంచాయతీ కార్యదర్శులు ఎంపిడిఓ బి.యాదగిరి, ఎంపిఓ శ్రీనివాస్‌వర్మలకు శుక్రవారం వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మండలంలోని 29 గ్రామపంచాయతీల్లో కొన్ని నెలలుగా రాష్ట్ర ఆర్థిక సంఘం నిధులు, కేంద్ర ఆర్థిక సంఘం నిధులు జమకాకపోవడంతో గ్రామ పంచాయతీల్లో నిర్వహించే ట్రాక్టర్ల నిర్వహణ, విద్యుత్ దీపాల మరమ్మతులు, పారిశుద్ధ్య నిర్వహణ, ఇతర మౌలిక సదుపాయాలను కల్పించడానికి తమ చేతి నుండి డబ్బులు పెట్టడం జరుగుతుందని, గ్రామ పంచాయతీల్లో నిధులు లేకపోవడంతో భారం పడుతుందని, ఇలా అయితే విధులు నిర్వర్తించలేమన్నారు.

**సఫాయి కార్మికులకు ఐదు నెలలుగా అందని జీతాలు**

మండలంలోని కొన్ని గ్రామ పంచాయతీల్లో పారిశుద్ధ్య కార్మికులకు దాదాపు 4 నుంచి 5 నెలలుగా జీతాలు లేకపోవడంతో ఆర్థికంగా ఇబ్బందులు పడుతున్నారని, అలాంటి కార్మికులతో గ్రామాల్లో పారిశుద్ధ్య పనులను చేయించలేకపోతున్నామన్నారు. పారిశుద్ధ్య కార్మికులు సరైన సమయానికి జీతాలు అందక ఆర్థిక ఇబ్బందులకు గురవుతున్నారని తెలిపారు. ఈ విధంగా గ్రామపంచాయతీల్లో అరకొర నిధులతో నిర్వహణ బాధ్యత కష్టతరమవుతుందని, తమకు వచ్చే అరకొర జీతంతో గ్రామపంచాయతీల పనులు నిర్వహించలేక ఆర్థికంగా, మానసికంగా ఆందోళన చెందుతున్నామని అన్నారు. ప్రభుత్వం వెంటనే గ్రామపంచాయతీలకు రావాల్సిన నిధులను మంజూరు చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో మండల పంచాయతీ కార్యదర్శులు నాగరాజు, సతీష్, మల్లేశం, రవి, సత్యం, వేణు, మమత, రవి తదితరులు పాల్గొన్నారు.



ఎంపిడిఓకు వినతిపత్రం అందజేస్తున్న పంచాయతీ కార్యదర్శులు

# గజ్వేల్ ప్రజలను మోసం చేసిన హరీష్‌రావు

**గజ్వేల్, మే 31 (ప్రభాతవార్త):**

గజ్వేల్ నియోజకవర్గ ప్రజలను మాజీ మంత్రి హరీష్‌రావు మోసం చేశారని గజ్వేల్-ప్రజ్ఞాపూర్ మున్సిపల్ మాజీ చైర్మన్ గాడిపల్లి భాస్కర్ విమర్శించారు. శుక్రవారం కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షుడు తూంకుంట నర్సారెడ్డి నివాసంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. ఆరు సంవత్సరాల క్రితం వంటేరు ప్రతాప్‌రెడ్డిపై బిఆర్ఎస్ ప్రభుత్వం కేసులు పెట్టి లాఠీఛార్జి చేసినప్పుడు బిఆర్ఎస్ పార్టీ మంచిది కాదని విమర్శించిన వంటేరు ఈరోజు కాంగ్రెస్ పార్టీపై విమర్శలు చేయడం సిగ్గుచేటన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజల సంక్షేమం కోసం పనిచేస్తుందని, రేవంత్‌రెడ్డి, గజ్వేల్ మాజీ ఎమ్మెల్యే తూంకుంట నర్సారెడ్డి నాయకత్వంలో పనిచేస్తామన్నారు. గత బిఆర్ఎస్ ప్రభుత్వం చేసిన అవినీతి నచ్చకే పార్టీలు మారామని, రాష్ట్రంలో 50 శాతం అభివృద్ధి జరిగితే 50 శాతం కల్వకుంట్ల కుటుంబానికే అభివృద్ధి జరిగిందన్నారు. సిద్దిపేటలో 6వేల డబుల్ బెడ్‌రూంలు పంచిన హరీష్‌రావు గజ్వేల్‌లో 1250 ఇండ్లను పంచకపోవడం ఏమిటన్నారు. మాజీ మంత్రి హరీష్‌రావు గజ్వేల్‌పై సవతితల్లి ప్రేమ చూపిస్తున్నారని ఎద్దేవ చేశారు. అనంతరం యువజన కాంగ్రెస్ రాష్ట్ర మాజీ ప్రధాన కార్యదర్శి సర్దార్‌ఖాన్ మాట్లాడుతూ మాజీ ముఖ్యమంత్రి చంద్రశేఖర్‌రావుకు ఈనెల 2వ తేదీన సిఎం రేవంత్‌రెడ్డి ఆధ్వర్యంలో జరుగుతున్న తెలంగాణ ఉద్యమకారులను,దశాబ్ది ఉత్సవాలకు ప్రభుత్వ ప్రతినిధితో ఆహ్వాన పత్రిక పంపితే కెసిఆర్ తప్పించుకుంటున్నారని, ఇది సరైన పద్ధతి కాదని, కాంగ్రెస్ పార్టీ అందరి గురించి ఆలోచన చేస్తుందని, కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో నిర్వహించే దశాబ్ది ఉత్సవాలను విజయవంతం చేయాలన్నారు. మాజీ మున్సిపల్ కౌన్సిలర్ సుభాష్‌చంద్రబోస్ మాట్లాడుతూ వంటేరు ప్రతాప్‌రెడ్డి కాంగ్రెస్‌ను విమర్శించడం హాస్యాస్పదంగా ఉందని, గతంలో కాంగ్రెస్ పార్టీలో ఉన్నప్పుడు కెసిఆర్‌ను రాష్ట్రంలో ఎవరూ తిట్టని విధంగా తిట్టారని, ఇది వంటేరు మరిచి పోవడం బాధాకరమన్నారు. గత పది సంవత్సరాల నుంచి గజ్వేల్‌లో కనీసం రింగ్‌రోడ్డు పూర్తిచేయలేదని, బస్టాండ్ నిర్మిస్తే అది ఎందుకు పనికిరాకుండా పోయిందని, ఇండ్లు కోల్పోయిన బాధితులకు ఇంత వరకు నష్టపరిహారం ఇవ్వలేదన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షుడు మొనగారి రాజు, ప్రధాన కార్యదర్శి నక్క రాములు గౌడ్, మైనార్టీ నాయకులు అజ్గర్, నక్క రేగొండ, రమేష్‌గౌడ్, పట్టణ యువజన కాంగ్రెస్ అధ్యక్షుడు నేత నాగరాజు, ఎన్ఎస్‌యుఐ నియోజకవర్గ ఇన్‌ఛార్జ్ కరుణాకర్‌రెడ్డి, అంజద్, జాలిగామ మాజీ ఎంపిటిసి ఆంజనేయులు, ముత్రాజ్‌పల్లి ఆంజనేయులు, మామిడి కృష్ణ, క్యాసారం బాబా, శ్రావణ్‌కుమార్, అంజద్‌పాషా, రాజ్‌కుమార్, గుండు లక్ష్మణ్ తదితరులు పాల్గొన్నారు.



మాట్లాడుతున్న గాడిపల్లి భాస్కర్



ఎల్లమ్మ చెరువు కట్టపై ఆందోళన చేస్తున్న అఖిలపక్ష నాయకులు

## అనుమతులు లేకుండా నీటిని వదులుతున్న కాంట్రాక్టర్‌పై చర్యలు తీసుకోవాలి
### ఎల్లమ్మ చెరువు కట్టపై అఖిలపక్ష నాయకుల డిమాండ్

**హుస్నాబాద్, మే 31, ప్రభాతవార్త :** ఎలాంటి అనుమతులు తీసుకోకుండా ఎల్లమ్మ చెరువునుండి నీటిని బయటకు వదులుతున్న కాంట్రాక్టర్‌పై చర్యలు తీసుకోవాలని అఖిలపక్ష నాయకులు డిమాండ్ చేశారు. శుక్రవారం మూడు రోజులుగా ఎల్లమ్మ చెరువు నుండి నీటిని గుంత ద్వారా వృదాగా బయటకు వదిలి వేయడాన్ని తీవ్రంగా ఖండిస్తూ కట్టపై నిరసన వ్యక్తం చేశారు. చెరువు సుందరీకరణ పనులుచేస్తున్న కాంట్రాక్టర్ సుందరయ్య స్థానిక ముదిరాజ్‌లతో కుమ్మక్కై చెరువులో నీటిని అధికారుల అనుమతిలేకుండా అక్రమంగా బయటకు వదులుతున్నారని ఆరోపించారు. హుస్నాబాద్ పట్టణానికి తాగునీరు, సాగునీరు అందించే ప్రధానమైన చెరువు నుండి నీటిని వదలడాన్ని తప్పుపట్టారు. సంబంధిత అధికారులు ఈవిషయంలో చొరవ తీసుకుని కాంట్రాక్టర్‌పై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. లేకుంటే రైతులతో కలసి పెద్ద ఎత్తున ఆందోళనలు నిర్వహిస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో నాయకులు ఆకుల వెంకన్న, బొలిశెట్టి శివయ్య, దొడ్డి శ్రీనివాస్, పచ్చిమట్ల రవీందర్‌గౌడ్, అయిలేని మల్లిఖార్జునరెడ్డి, బత్తుల శంకర్‌బాబు, కవ్వ వేణుగోపాల్‌రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

## ధర్నాలో పాల్గొన్న బిజెపి యువమోర్చా నేతలు



ధర్నాలో పాల్గొన్న బిజెపి యువమోర్చా నాయకులు

**నర్సాపూర్ మే, 31. ప్రభాతవార్త :** ఫోన్ ట్యాపింగ్ వ్యవహారంలో నిర్లక్ష్యం వహిస్తున్న కాంగ్రెస్ ప్రభుత్వానికి వ్యతిరేకంగా బిజెపి అధ్వర్యంలో శుక్రవారం హైదరాబాద్‌లోని ఇందిరా పార్క్ వద్ద నిర్వహిస్తున్న ధర్నాలో బిజెపి యువమోర్చా నాయకులు పాల్గొన్నారు. ఈ మేరకు ఈ ధర్నాకు బిజెవైఎం మెదక్ అసెంబ్లీ పార్లమెంట్ కన్వీనర్ సంతోష్‌గౌడ్, యువమోర్చా సంగారెడ్డి జిల్లా అధ్యక్షులు ప్రవీణ్, రాష్ట్ర బిజెవైఎం నాయకులు అరవింద్ వాల్డాస్ ల అధ్వర్యంలో భారీగా హైద్రాబాద్ కు తరిలి వెళ్లడం జరిగింది.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తెలంగాణాలో గత బిఆర్ఎస్ ప్రభుత్వం హాయాంలో జరిగిన ఫోన్ ట్యాపింగ్ వ్యవహారంలో నిర్లక్ష్య దోరణి అవలంబిస్తున్న కాంగ్రెస్ ప్రభుత్వానికి వ్యతిరేకంగా నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఈమేరకు ఈ దర్నాను విజయవతం చేయడానికి వచ్చినట్లు వారు తెలిపారు. ఈకార్యక్రమంలోమెదక్ జిల్లా యువమోర్చా నాయకులు పోతురాజు అనిల్, ఉదయ్‌గౌడ్,బండి వేణుగౌడ్, కిరణ్,నాగరాజుగౌడ్, యువమోర్చా నాయకులు ,కార్యకర్తలు పాల్గొన్నారు.

## తుల్జా భవాని మాత ఆలయంలో మహా చండి హోమం

**పటాన్‌చెరు, మే 31,ప్రభాతవార్త:** మండల పరిధిలోని చిట్కూల్ గ్రామంలో స్వయంభుగా వెలసిన శ్రీతుల్జాభవాని మాత ఆలయంలో శుక్రవారం కాంగ్రెస్ పార్టీ ఎంపీ అభ్యర్థి నీలం మధు ముదిరాజ్ ఎంపీగా గెలవాలని వేదపండితులమధ్య మహా ప్రత్యేక చండీహోమం కార్యక్రమం ఎంఎంఆర్ యువసేన పటాన్‌చెరు చెవ్వ రమేష్, గోపాల్, మెట్టు క్రిష్ణ యాదవ్, మిట్టపల్లి సాయిలు, మనోహర్ ఆధ్వర్యంలో ప్రత్యేక పూజలు నిర్వహించి అన్నధాన కార్యక్రమం నిర్వహించారు. తుల్జా భవాని మాత ఆలయ కమిటి వ్యవస్థాపకులు స్వామి జనార్ధన్ చారి నేతృత్వంలో మహా చండీ హోమం జరిపించారు. ఈ కార్యక్రమంలో గ్రామ ప్రజలు, మహిళలు, భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.



మహా చండి హోమం నిర్వహిస్తున్న దృశ్యం

## గంజాయిని తరలిస్తున్న ఇద్దరు అరెస్టు

**నారాయణఖేడ్ టౌన్/మనూర్, మే 31, ప్రభాతవార్త:**

ప్రభుత్వం నిషేధించిన గంజాయిని అక్రమంగా తరలిస్తుననఇద్దరు వ్యక్తులను అరెస్టు చేసినట్లు డిఎస్పి వెంకట్‌రెడ్డి తెలిపారు. డిఎస్పి కథనం ప్రకారం... శుక్రవారం నారాయణఖేడ్ పోలీసు ఠాణాలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో డిఎస్పి మట్లాడుతూ ధన్వార్ చౌరస్తాలో మనూర్ ఎస్ఐ అంబర్యా సిబ్బందితో శుక్రవారం పెట్రోలింగ్ నిర్వహిస్తుండగా టిఎస్ ఎక్సెల్ వాహనంపై వెళుతున్న ఏసయ్య, విఠల్‌లు అనుమానాస్పదంగా కానరావడంతో అనుమానం వచ్చి తనిఖీ చేయగా సంచిలో రూ. 50 వేల విలువగల కర్ణాటకలోని బీదర్ పట్టణానికి తరలిస్తున్న 5.5 కిలోల ఎండు గంజాయిని స్వాధీనం చేసుకుని ద్విచక్ర వాహనాన్ని సీజ్ చేసినట్లు తెలిపారు. ప్రభుత్వం మాదక ద్రవ్యాలు, మత్తు పదార్థాల విషయంలో కఠినంగా వ్యవహరించాలని ఆదేశాలు జారీ చేసిందన్నారు. కార్యక్రమంలో సిఐ శ్రీనివాస్‌రెడ్డి, ఎస్ఐ అంబర్యానాయక్ ఉన్నారు.




వివరాలు వెల్లడిస్తున్న డిఎస్పి వెంకట్‌రెడ్డి

## స్టెప్వెల్ పునరుద్ధరణ.. బయో గ్యాస్ యూనిట్ కోసం ఒయూ అవగాహన ఒప్పందం



ఒప్పంద పత్రాలను చూపిస్తున్న రిజిస్ట్రార్ ప్రొ.లక్ష్మినారాయణ సోహాస్ బృందం

**తార్నాక, మే 31 ప్రభాతవార్త :**
స్టెప్వెల్ పునరుద్ధరణ, బయోగ్యాస్ యూనిట్ కోసం ఉస్మానియా యూనివర్సిటీ అవగాహణ ఒప్పందాలపై శుక్రవారం సంతకం చేసింది. ఒ.యూలో సుస్థిర, వారసత్వ సంరక్షణను ప్రోత్సహించడానికి రెండు అవగాహన ఒప్పాందాలపై సంతకం చేసినట్లు తెలిపింది. చారిత్రాత్మక బావుల పునరుద్ధరణ మొదటి ఒప్పందం. ప్రభుత్వేతర సంస్థ అయిన సొసైటీ ఫర్ ది అడ్వాన్స్‌మెంట్ ఆఫ్ హుమన్ ఎండివర్‌తో ఒప్పందం కుదుర్చుకుంది. ఈ ఒప్పందంతో ఒ.యూ ప్రాంగణంలో ఉన్న మూడు చారిత్రాత్మక మెట్ల బావులను పునరుద్ధరించనున్నారు. అదేవిదంగా సాహే ప్రతిపాదించిన ప్రణాళికల ఆధారంగా చుట్టు ప్రక్కల ప్రాంతాలను అభివృద్ధి పునరుద్ధరణ ప్రాజెక్టుకు అవసరమైన నిధులను భద్రపరుచడం వంటి పనులను చేపట్టనున్నారు. సోహాన్, అహుజా ఇంజనీరింగ్ సర్వీసెస్ ప్రైవేట్ లిమిటెడ్ ఒయూతో ఒప్పందాన్ని కుదుర్చుకున్నాయి. ఈ కార్యక్రమంలో ఓఎస్డీ రెడ్యా నాయక్, ప్రొ.జిబి రెడ్డి, ప్రొ.శ్రీనివాసులు ప్రొ.పాట్రిక్‌తో పాటు డా.వై.సోహాన్ బృందం ఎ.రచనా,సినియానా కుంద్రా, రాజ్ బాబు, దేవేందర్ కె. అహుజా తదితరులు పాల్గొన్నారు.

## రిటైర్ అయిన ఉద్యోగులకు తప్పక గుర్తింపు ఉంటుంది

**- నగర కేంద్ర గ్రంథాలయ సంస్థ కార్యదర్శి పద్మజ**



రిటైర్ అయిన ఉద్యోగులను సత్కరిస్తున్న నగర కేంద్ర గ్రంథాలయ సంస్థ కార్యదర్శి పద్మజ తదితరులు

**చిక్కడపల్లి, మే 31 ప్రభాతవార్త:**
పదవీ బాధ్యతలను వృత్తిలో సక్రమంగా నిర్వహించి రిటైర్ అయిన వారికి ఎల్లప్పుడు గుర్తింపు ఉంటుందని హైదరాబాద్ నగర కేంద్ర గ్రంథాలయ సంస్థ కార్యదర్శి పద్మజ అన్నారు. శుక్రవారం అశోకనగర్ నగర కేంద్ర గ్రంథాలయంలో గ్రేడ్-2 లైబ్రేరియన్ సుధాకర్, గ్రేడ్-3 లైబ్రేరియన్ శైలజల పదవీ విరమణ సందర్భంగా ఉద్యోగుల సంఘం ఆధ్వర్యంలో అభినందన సత్కార కార్యక్రమం జరిగింది. ఈ సందర్భంగా పద్మజ మాట్లాడుతూ పదవి విరమణ ఉద్యోగానికే గాని వయస్సుకు కాదన్నారు. పదవిలో నిర్వహించిన విధులు నిర్వహించిన తీరు అధికారులు, ప్రజల్లో సుస్థిరస్థానం ఉంటుందన్నారు. ఈ కార్యక్రమంలో గ్రంథాలయ ఉద్యోగుల సంఘం అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు శాగంటి అయోధ్య, బొల్లం మహేందర్, గ్రంథాలయ రిటైర్ ఉద్యోగుల సంఘం అధ్యక్షుడు కొక్కుల దేవేందర్, బుచ్చయ్య, సత్యనారాయణ, వెంకటేశ్, సుకేశ్ తదితరులు పాల్గొన్నారు.

## శారద శంకర మఠంలో సువర్ణ భారతీ మహోత్సవం

**యూసుఫ్‌గూడ, మే 31, ప్రభాతవార్త :**
మోతీనగర్‌లోని శ్రీ శృంగేరి శారద శంకర మఠంలో సువర్ణ భారతీ మహోత్సవం ఈనెల 2వతేది ఆదివారం నిర్వహించనున్నారు. శ్రీశృంగేరి జగద్గురువుల దివ్య ఆశీసులతో ఉచిత వైద్య శిభిరాన్ని నిర్వహించనున్నారు. దీనిలో ప్రఖ్యాత గైనకాలజిస్టు డాక్టర్ జయంత్‌రెడ్డి పాల్గొని స్త్రీలకు సంబందించిన ఆరోగ్య సమస్యలపై అవగాహన సదస్సు, ఉచిత పరిక్షలు, వైద్య సహాయం, ఉచితంగా మందులు పంపిణీ చేయనున్నట్లు పేర్కొన్నారు.

## స్కిల్ డెవలప్‌మెంట్ ప్రోగ్రాం



ప్రోగ్రాంలో పాల్గొన్న యువతకు సర్టిఫికేట్లు అందజేసిన దృశ్యం

**హైదరాబాద్, మే 31,ప్రభాతవార్త :**
యువత వివిధరంగాల్లో రాణిస్తూ అత్యుత్తమంగా కెరీర్లో స్థిరపడేందుకు సహరించే విధంగా ఆమని ఫౌండేషన్ కృషి చేస్తుంది. ఈమేరకు ఫౌండేషన్ ఆధ్వర్యంలో వారికి మార్గనిర్దేశనం చేసేందుకు స్కిల్‌డెవలప్‌మెంట్ ప్రోగ్రాం నిర్వహించారు. యువత వారికి ఇష్టమైన రంగాల్లో స్థిరపడే విధంగా మెంటర్ ఆశాలత (ఎంఎస్ఎంఈ) సర్టిఫైడ్ ట్రైనర్ అరిషియా కెరీర్ కన్సల్టెంట్ వారికి మార్గనిర్దేశం చేశారు. ఉద్యోగం, వ్యాపారంలో ఎలా రాణించాలనే విషయాలపై వివరించారు. మారుతున్న కాలానుగుణంగా స్కిల్ డెవలప్‌మెంట్ కూడా అవసరమని సూచించారు. ఈకార్యక్రమంలో ఆమని ఫౌండేషన్ ప్రెసిడెంట్ ఆమని, వైస్ ప్రెసిడెంట్ భారతి, ట్రెజరర్ యమునతోపాటు ఫౌండేషన్ సభ్యులు పాల్గొన్నారు.

## అఖిలభారతీయ సఫాయి మజ్దూర్ సంఘ్ తెలంగాణ రాష్ట్ర అధ్యక్షుడిగా సుభాష్



డి.సుభాష్‌ను సత్కరించిన దృశ్యం

**చిక్కడపల్లి, మే 31 ప్రభాతవార్త:**
అఖిలభారతీయ సఫాయి మజ్దూర్ సంఘ్ తెలంగాణ రాష్ట్ర అధ్యక్షుడిగా డి.సుభాష్ నియమితులయ్యారు. ఈ మేరకు సంఘ్ జాతీయ అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు కర్మసింగ్ కర్మ, రాజ్‌పాల్ మెహ్రోలియా ఉత్తర్వులు జారీ చేశారు. ఈ మేరకు గురువారం బాగ్‌లింగంపల్లిలోని నెహ్రూనగర్‌లో జరిగిన కార్యక్రమంలో సంఘ్ తెలంగాణ రాష్ట్ర అధ్యక్షుడిగా సుభాష్ ఎంపికైన సందర్భంగా అభినందన సభ జరిగింది. ఈ సందర్భంగా సుభాష్ మాట్లాడుతూ తనకు ఇచ్చిన అవకాశాన్ని వమ్ము చేయడానికి సంఘం అభివృద్ధికి తోడ్పాటును అందించడంతో పాటు పేరు, ప్రఖ్యాతలను తీసుకువచ్చే విధంగా తనవంతు కృషి చేస్తానన్నారు. తన నియామకానికి కృషి చేసిన జాతీయ అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు కర్మసింగ్ కర్మ, రాజ్‌పాల్ మెహ్రోలియా, జాతీయ ప్రధాన కార్యదర్శి, ఇంచార్జ్ ఢిల్లీ విశాల్ చన్వారియా, ఢిల్లీ రాష్ట్ర అధ్యక్షుడు మురారి లాల్ బాగ్డిలకు ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో సంఘం ప్రతినిధులు బి.ప్రకాశ్, సి.ధర్మవీర్, సి.విషాల్‌సింగ్, బి.ఆకాష్ తదితరులు పాల్గొన్నారు.

# పాతబస్తీలో అద్భుతమైన చార్మినార్ శ్రీ మహదేవ్ మందిరం



వివిధ రూపాలలో శ్రీ పరమ శివుడి చిత్రాలు



చార్మినార్ శ్రీ మహదేవ్ మందిరం చిత్రం

**చార్మినార్,మే 31 ప్రభాతవార్త :**
హిందూ సంప్రదాయం,హిందూ మతం అతి ప్రాచీనమైనవి. భారత దేశంలో ఎన్నో పురాతనమైన దేవాలయాలు ఉన్నాయి. మన దేశ నాగరికతాభివృద్ధికి పట్టు కొమ్మలు లాంటి దేవాలయాలను పరిరక్షించుకోవలసిన బాధ్యత మనందరిపై ఉంది. హైదరాబాద్ పాతబస్తీలో ఎన్నో దేవాలయాలు,మందిరాలు ఉన్నాయి. కాగా చార్మినార్‌కు దగ్గరలో కొంత కాలం క్రితం చార్‌కమాన్ షరాఫా అసోసియేషన్ ఆధ్వర్యంలో చార్మినార్ శ్రీ మహాదేవ్ దేవాలయాన్నిన్ని నిర్మించారు. నిత్యం భక్తులతో మహదేవ మందిరం రద్దీగా ఉంటుంది. జంట నగరాలలోని భక్తులతో పాటు చార్మినార్‌ను తిలకించటానికి వచ్చే సందర్శకులు చార్మినార్ శ్రీ మహదేవ్ మందిరాన్ని సందర్శిస్తుంటారు. మందిరంలో వివిధ రూపాలలో ఉన్న శ్రీ పరమ శివుని చిత్రాలు ఉన్నాయి. అదే విధంగా రాజస్దాన్ నుంచి తీసుకు వచ్చిన స్ఫటిక్ లింగాన్ని మందిరంలో ఏర్పాటు చేశారు. స్ఫటిక శివలింగానికి ఎదురుగా నంది విగ్రహం ఉంది. మహదేవ్ మందిరంలో శ్రీ గణేష్,శ్రీ సంతోషి మాత,శ్రీ లక్ష్మీ మహా విష్ణువు మందిరాలతో ఇతర మందిరాలను నిర్మించారు. కాగా కొత్తగా మహదేవ్ మందిరాన్ని నిర్మించక ముందు పాత మందిరం ఆవరణ లో పురాతనమైన శివ లింగం ఉంది. దేశంలోని అన్ని ప్రాంతాలు నుంచి వస్తున్న భక్తులు ఈ శివ లింగానికి ఎంతో భక్తి శ్రద్ధలతో పూజలు నిర్వహిస్తుంటారు. మందిరం పై భాగాన నిర్మించిన శ్రీ పార్వతీ పరమేశ్వరుల చిత్రాలను భక్తులు ఎంతో ఆసక్తితో తిలకిస్తుంటారు. శివరాత్రి మహోత్సవాలు మందిరంలో ఘనంగా జరుగుతాయి. 21 వేల రుద్రాక్షలను భక్తలను చార్‌కమాన్ షరాఫా అసోసియేషన్ తరుపున పంపిణీ చేస్తారు. కార్తీక మాసంలో కార్తీక మాస మహోత్సవాలు,అన్న ప్రసాద కార్యక్రమాలు ఎంతో వైభవంగా జరుగుతాయి. స్వామి వారిని దర్శించి పూజలు నిర్వహించటం వల్ల తాము కోరుకున్న కోరికలు తీరుతాయని భక్తులు విశ్వసిస్తారు. కాగా మందిరం అభివృద్ధి కోసం పలు కార్యక్రమాలు చేపట్టినట్లు చార్‌కమాన్ షరాఫా అసోసియేషన్ అధ్యక్షులు అజయ్ కుమార్ అగర్వాల్ తెలిపారు.

# జీవో 60 ప్రకారం వేతనాలివ్వాలి

**-కనీసవేతనాల అడ్వైజరీ బోర్డు పూర్వచైర్మన్ నారాయణ**



కార్మిక శాఖ అదనపు కమిషనర్ డాక్టర్ ఇ.గంగాధర్‌ను కలిసి వినతిపత్రం సమర్పిస్తున్న కనీసవేతనాల అడ్వైజరీ బోర్డు పూర్వచైర్మన్ పి.నారాయణ

**చిక్కడపల్లి, మే 31 ప్రభాతవార్త:**
హైదరాబాద్ మెట్రోవాటర్‌వర్క్స్ సీవరేజ్‌లో ఔట్‌సోర్సింగ్ పద్ధతిలో పనిచేస్తున్న మీటర్ రీడర్లకు, బిల్ కలెక్టర్‌లకు జీవో 60 ప్రకారం కేటగిరి-2 ద్వారా వేతనాలు ఇప్పించే విధంగా చర్యలు తీసుకోవాలని హెచ్ఎండబ్ల్యుఎస్ఎస్‌బి కాంట్రాక్ట్ అండ్ ఔట్‌సోర్సింగ్ ఎంప్లాయిస్ యూనియన్ అధ్యక్షుడు, కనీసవేతనాల అడ్వైజరీ బోర్డు పూర్వచైర్మన్ పి.నారాయణ కోరారు. ఈ మేరకు యూనియన్ వర్కింగ్ ప్రెసిడెంట్ రాజారత్నం, ప్రధాన కార్యదర్శి బి.కిరణ్‌కుమార్‌లతో ప్రతినిధి బృందం కార్మిక శాఖ అదనపు కమిషనర్ డాక్టర్ ఇ.గంగాధర్‌ను శుక్రవారం కలిసి సమస్యలతో కూడిన వినతిపత్రాన్ని సమర్పించారు. కాంట్రాక్టర్లు ఇవ్వాల్సిన వేతనాల బకాయిలు ఇప్పించాలని, ప్రతి నెల వేతనాలు సక్రమంగా ఇప్పించేందుకు చర్యలు తీసుకోవాలని, ఒకే ఏజెన్సీ విధానం ఏర్పాటు చేయడంతో పాటు రెయిన్‌కోట్లు, టోపీలు, గుర్తింపు కార్డులు, యూనిఫాం ఇప్పించే విధంగా తగిన విధంగా ఆదేశాలు ఇవ్వాలని కోరారు. అదనపు కమిషనర్‌ను కలిసిన వారిలో ఉపాధ్యక్షులు పి.బాలసుందర్ రాజు, ఎన్.కృష్ణ, ఎన్.రామ్‌చందర్, పి.ఆంజనేయులు, ఎం.నర్సింహరాజు, సురేశ్‌బాబు, కార్యనిర్వాహక కార్యదర్శులు జి.సురేశ్, ఎ.శ్రీనివాస్‌రెడ్డి, బి.వెంకటరెడ్డి, జి.పద్మారావు, కార్యదర్శులు జె.జగన్, ఎం.కొండల్, డి.అనీల్‌కుమార్, ఎం.నర్సింగరావు, కోశాధికారి వై.ప్రవీణ్‌కుమార్ తదితరులున్నారు.

# ఐటి విజయగాథలపై పుస్తకావిష్కరణ



దిటెక్ ఫినిక్స్ సత్యంస్ 100డేస్ టర్నరౌండ్ పుస్తకంను ఆవిష్కరిస్తున్న భారత మాజీ ఉప రాష్ట్రపతి వెంకయ్య నాయుడు తదితరుల దృశ్యం

**హైదరాబాద్, మే 31 ప్రభాతవార్త :**
మనోహరన్, వి.పట్టాభిరాం రచించిన "ది టెక్ ఫినిక్స్ సత్యంస్ 100 డేస్ టర్నరౌండ్" తెలుగు అనువాద సంచికను శనివారం హైదరాబాద్‌లోని టెక్ మహింద్రా లెర్నింగ్ వరల్డ్‌లో వేడుకగా జరిగిన ఒక కార్యక్రమంలో విడుదల చేశారు. ఈ కార్యక్రమంలో భారత మాజీ ఉప రాష్ట్రపతి వెంకయ్యానాయుడు , మాజీ సెంట్రల్ విజిలెన్స్ కమీషనర్, సెంట్రల్ బోర్డు ఆఫ్ డైరెక్ట్ టాక్సెస్(సిబిడిటి) మాజీ చైర్మన్ కెవి.చౌదరి పాల్గొన్నారు. ఈ పుస్తకంను ఆర్బీఐ స్టాండింగ్ ఎక్స్‌టర్నల్ అడ్వైజరీ కమిటీ సభ్యుడు టిఎన్.మనోహరన్, ప్రఖ్యాత పబ్లిక్ స్పీకర్, ఎడ్యుకేటర్ వి.పట్టాభిరాం సంయుక్తంగా రచించారు. భారతదేశం అత్యంత ముఖ్యమైన ఐటీ విజయ గాథలలో ఒకదానిని ఆసక్తిగా వివరించారు. ఇది నాయకత్వం మరియు స్థిరత్వం యొక్క పరివర్తన శక్తిని వెల్లడిస్తుంది. పుస్తకం గురించి రచయిత మనోహరన్ మాట్లాడుతూ "ది టెక్ ఫీనిక్స్ సత్యంస్ 100.డేస్ టర్నరౌండ్" తెలుగు ఎడిషన్‌ను విడుదల చేయబోతున్నట్లు వెల్లడించటానికి నేను సంతోషిస్తున్నాను. ఈ పుస్తకం భారతదేశ ఐటీ చరిత్రలో ఒక కీలక ఘట్టాన్ని వెల్లడిస్తుంది. సంక్షోభాన్ని విజయంగా మార్చిన స్థిరత్వం, నాయకత్వంను ప్రదర్శిస్తుంది. ఈ కథను తెలుగులోకి అనువదించడం ప్రత్యేక ప్రాముఖ్యతను కలిగి ఉంది. ఎందుకంటే ఈ ప్రభావంతమైన కథనాన్ని తమ మాతృభాషలో చదివే అవకాశం పొందడం వల్ల వారు మరింత స్పూర్తిని పొందగలరు అని అన్నారు. అధ్భుతమైన కార్పోరేట్ రెస్క్యూ ఆపరేషన్ గురించి ఈ పుస్తకం చర్చిస్తుంది. భారీ పెట్టుబడి పెట్టే ఒక మదుపరిని ఎంచుకోవడం మంచి సత్యంను విజయవంతమైన సంస్థగా మరియు కార్పోరేట్ సమగ్రతను చిహ్నంగా మార్చడం వరకూ తీసుకున్న నియంత్రణ వరకు ఇది చెబుతుంది. ఉద్యోగులు, పెట్టుబడిదారులు మరియు కస్టమర్లతో సహా వాటాదారుల ప్రయోజనాలను కాపడటంలో మరియు భారతదేశం యొక్క అంతర్జాతీయ ఖ్యాతిని పునరుద్ధరించడంలో తెలుసుకున్న విలువైన పాఠాలు యొక్క లోతైన వీక్షణను కూడా ఇది అందిస్తుంది. ఈ పుస్తకం యొక్క తెలుగు వర్షన్ ఎమెస్కో ప్రచురించింది. అమేజాన్ సహా అన్ని ప్రధాన పుస్తక దుకాణాల్లో అందుబాటులో ఉంటుంది.

## ప్రతి ఒక్కరూ పొగాకుకు దూరంగా ఉండాలి

**-జిల్లా వైద్యాధికారి వెంకటేశ్వర్లు రావు**

**-ప్రపంచ పొగాకు వ్యతిరేక దినోత్సవ అవగాహన ర్యాలీ**



**అత్తాపూర్ మే31,ప్రభాతవార్త :** ప్రతి ఒక్కరూ పొగాకుకు దూరంగా ఉండాలని రంగారెడ్డి జిల్లా వైద్యాధికారి వెంకటేశ్వర్లు రావు పేర్కొన్నారు. ప్రపంచ పొగాకు వ్యతిరేక దినోత్సవం సందర్భంగా శుక్రవారం రాజేంద్రనగర్ మండల పరిధిలోని అరంఘర్ చౌరస్తాలో జిల్లా వైద్యాధికారుల ఆధ్వర్యంలో ఆశావర్కర్లతో కలిసి ర్యాలీ నిర్వహించి పొగాకు నివారణపై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా జిల్లా వై ద్యాధికారి వెంకటేశ్వర్లు రావు మాట్లాడుతూ...ప్రతి పౌరుడు పొగాకుకు దూరంగా ఉండాలని సూచించారు. ప్రతి ఒక్కరూ పొగాకు నివారణకు సహకరించాలని అన్నారు. ప్రతి సంవత్సరం మే 31 ప్రపంచ పోగాకు వ్యతిరేక దినంగా జరుపుకుంటామని ప్రపంచవ్యాప్తంగా ఎంతో మంది పొగాకు బానిసాలుగా మారి ప్రాణాలు పొగొట్టుకుంటున్నారని పొగాకు ఒక బానిస అయిలే మరి చపోవడం కష్టమని కావున ప్రతి ఒక్కరూ పొగాకుకు దూరంగా ఉండి పొగాకు రహిత దేశం కోసం పొరాడాలని పిలపునిచ్చారు. ఈ కార్యక్రమంలో పివో ఎన్‌సిడి డా.రాకేష్,ఎంఒ డా.రాఖీ, ఎంఒ డా.ఫీరోజ్‌ద్దీన్,ఎంఒ డా.స్వాతీ,డా.సంగీత,హెచ్ఈఓ కేశవు,హెచ్ఎస్ శివ కుమార్, హె చ్ఎస్ సురేఖ,ఆశావర్కర్లు,తదితరులు పాల్గొన్నారు.

## వారణాసి విశ్వనాథుని దర్శించుకున్న బిజెపి నేతలు



**అత్తాపూర్ మే31,ప్రభాతవార్త :** పవిత్రమైన కాశీ నగరంలో ఉన్న విశ్వనాథ్ సాయంకాల స్పర్శదర్శనంను తెలంగాణ బిజెపి నాయకులు చేసుకున్నారు. బిజెపి జాతీయ ఉపాధ్యక్షరాలు డికె అరుణ నేతృత్వంలో బొక్క బాల్ రెడ్డి ,బిజెపి నాయకులు కాశీ విశ్వనాథుని దర్శించుకున్నారు. ఈ సందర్భంగా బొక్క బాల్ రెడ్డి మాట్లాడుతూ..కాశీ శివలింగం స్పర్శ దర్శన తన పూర్వ జన్మ సుకృతం అని,ఆలయ పరిసరాలు సర్వాంగ సుందరంగా చేశారిన అన్నారు. తెలంగాణ ప్రజలు ఎల్లప్పుడు సుఖ:సంతోషాలతో ఉండాలని ప్రార్థించినట్టు పేర్కొన్నారు. దర్శనం తర్వాత డికె అరుణ ఆధ్యర్యంలో అభిషేకం నిర్వహించారు. ఆలయ మహంత్ రాజన్ భూషణ్ త్రిపాఠి స్పెషల్ ఏర్పాట్లు చేశారు.

## యువకులపై దాడిచేసిన నిందితుల రిమాండ్



వివరాలను వెల్లడిస్తున్న డీసీపీ రావుల గిరిధర్, ఏసీపీ జయపాల్‌రెడ్డి ఇతర అధికారులు

**సికింద్రాబాద్, మే 31 ప్రభాతవార్తః**
రోడ్డు పక్కన నిలబడి మాట్లాడుకుంటున్న యువకులపై దాడి చేసి నగదు, సెల్‌ఫోన్‌లు లాక్కున్న నిందితులను అరెస్ట్ చేసి చిలకలగూడ పోలీసులు రిమాండ్‌కు తరలించారు. విలేకరుల సమావేశంలో ఈస్ట్‌జోన్ డీసీపీ రావుల గిరిధర్ ఇందకు సంబంధించిన వివరాలను వెల్లడించారు. వారాసిగూడ మహ్మద్‌గూడ వద్ద గల అక్బర్ హోటల్ వద్ద బుదవారం రాత్రి 9 గంటల ప్రాంతంలో ముగ్గురు యువకులు, ఒక యువతి పరీక్షలలో వచ్చిన మార్కుల కోసం మాట్లాడుకుంటుండగా వారాసిగూడ బ్రాహ్మణబస్తీకి చెందిన మహ్మద్ ఖయ్యుంబేగ్ కుమారుడు మహ్మద్ రహీబేగ్ (20), మహ్మద్‌గూడకు చెందిన మహ్మద్ ఖదీర్ పాషా కుమారుడు మహ్మద్ షేక్ హుస్సేన్ (19), వారాసిగూడకు చెందిన మహ్మద్ ఇసాక్ కుమారుడు మహ్మద్ సమీర్ (20), మహ్మద్‌గూడకు చెందిన సయ్యద్ జిలానీ కుమారుడు సయ్యద్ అహ్మద్ పాషా (19), మహ్మద్‌గూడకు చెందిన మహ్మద్ మన్సూరుద్దిన్ కుమారుడు మహ్మద్ వసిఉద్దిన్ (19)లతో పాటు మరో నిందితుడు, మరో ఇద్దరు మైనర్‌లు వారిపై దాడి చేశారు. దెబ్బలకు తట్టుకోలేక వారు అక్కడి నుంచి స్కంధగిరి ప్రాంతానికి పారిపోగా నిందితులు బైక్‌లపై వెంబడించి మరీ దారుణంగా దాడి చేశారు. ఒక యువకుడి వద్ద ఉన్న రూ. వెయ్యి, సెల్‌ఫోన్ లాక్కున్నారు. రాత్రి 12గంటల సమయంలో బాధితులు చిలకలగూడ పోలీసులకు ఫిర్యాదు చేశారు. వెంటనే స్పందించిన పోలీసులు నిందితుల విరవాలను సేకరించారు. నిందితుల్లో 5 మందితో పాటు ఇద్దరు మైనర్లను అరెస్ట్ చేసి వారివద్ద నుంచి రెండు స్కూటర్‌లు, రెండు కత్తులు, రెండు సెల్‌ఫోన్‌లు స్వాధీనం చేసుకున్నారు. మైనర్‌లను జువైనల్ హోంకు తరలించారు. ఈ కార్యక్రమంలో చిలకలగూడ ఏసీపీ జయపాల్‌రెడ్డి, చిలకలగూడ ఇన్‌స్పెక్టర్ అనుదీప్, డీఐ రమేష్, ఎస్సైలు పాల్గొన్నారు.

## ఎన్టీఆర్ వల్ల రాజకీయ రంగంలోకి వచ్చిన విద్యావంతులు

**-త్యాగరాయ గానసభ అధ్యక్షుడు కళావి ఎస్.జనార్ధనమూర్తి**



ప్రసంగిస్తున్న త్యాగరాయ గానసభ అధ్యక్షుడు కళావిఎస్.జనార్ధనమూర్తి

**చిక్కడపల్లి, మే 31 ప్రభాతవార్త:**
నందమూరి తారకరామారావు తెలుగుదేశం పార్టీ పెట్టి ఎందరో విద్యావంతులను రాజకీయరంగంలోకి తీసుకువచ్చారని త్యాగరాయ గానసభ అధ్యక్షుడు కళావిఎస్.జనార్ధనమూర్తి అన్నారు. శతాబ్ది పూర్వ మహనీయుల యాదిలో పద్మశ్రీ, మాజీ ముఖ్యమంత్రి నందమూరి తారకరామారావు సంస్మరణ సభ త్యాగరాయ గానసభ నిర్వహణలో అధ్యక్షుడు కళావిఎస్.జనార్ధనమూర్తి అధ్యక్షతన జరిగింది. ముఖ్యఅతిథిగా హాజరైన కళావిఎస్.జనార్ధనమూర్తి మాట్లాడుతూ అవినీతి ఆస్కారం లేని రాజకీయాలు కావాలని ఎనీఆర్ ఆకాంక్ష అని, అందుకే విద్యావంతులు, మేధావులకు పార్టీ టికెట్లు ఇచ్చి ప్రోత్సహించారని గుర్తు చేశారు. నేడు రాజకీయంలో ఉన్న ఎందరో ప్రముఖులకు ఎన్టీఆర్ ప్రేరణ అని అన్నారు. ఎన్టీఆర్ సినీరంగంలో కానీ రాజకీయ రంగంలో నైనా ఒక సంచలనం, ఒక ప్రభంజనం అని అన్నారు. మూవీ ఆర్ట్స్ అసోసియేషన్ కార్యవర్గసభ్యుడు, సినీనటుడు మాణిక్ మాట్లాడుతూ ఒకనాడు తెలుగు వారిని మద్రాసీలుగా పిలువబడే సమయంలో ఎన్టీఆర్ సిఎంగా తెలుగుజాతికి గుర్తింపు తెచ్చారన్నారు. సంక్షేమ పథకాల రూపకల్పనకు ఆధ్యుడు ఎన్టీఆర్ అని, పేదలకు ఊపాయికి కిలోబియ్యం, జనతావస్త్రాలు, గృహసదుపాయం కల్పించిన మహనీయుడు అని కొనియాడారు. కార్యక్రమంలో గాయనీ గాయకులు కె.అరుణ, జిఎస్.ఆర్ట్ అధినేత, ప్రముఖ గాయకుడు జి.శ్రీనివాస్, చింతలపాటి సత్యనారాయణమూర్తి, రాజేశ్ తదితరులు పాల్గొన్నారు.

## ఇందిరా పార్కు ధర్నాలో పాల్గొన్న బిజెపి నాయకులు



ధర్నా కార్యక్రమంలో పాల్గొన్న రాజేంద్రనగర్ నియోజకవర్గం బిజెపి కంటెస్టెడ్ ఎమ్మెల్యే,కార్పొరేటర్ తోకల శ్రీనివాస్‌రెడ్డి

**మైలార్‌దేవ్‌పల్లి,మే 31 ప్రభాతవార్త :**
నగరంలోని ఇందిరా పార్కు వద్ద కేంద్ర మంత్రి వర్యులు జి.కిషన్‌రెడ్డి అధ్యక్షతన శుక్రవారం జరిగిన ఛలో ఇందిరా పార్కు ధర్నా కార్యక్రమానికి రాజేంద్రనగర్ నియోజకవర్గం బిజెపి కంటెస్టెడ్ ఎమ్మెల్యే,మైలార్‌దేవ్‌పల్లి డివిజన్ కార్పొరేటర్ తోకల శ్రీనివాస్ రెడ్డితో పాటు నియోజకవర్గానికి చెందిన బిజెపి నాయకులు తరలి వెళ్లారు. ఈ సందర్భగా ఆయన మాట్లాడుతూ ఫోన్ ట్యాఫింగ్‌కు పాల్పడిన సూత్రదారులను అరెస్ట్ చేసి చట్ట పరమైన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. పలువురు బిజెపి నాయకులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

## మాజీ మంత్రి కెటిఆర్‌ను కలిసిన పాతబస్తీ బిఆర్ఎస్ నాయకులు



బిఆర్ఎస్ వర్కింగ్ ప్రెశిడెంట్ కేటీఆర్‌ను బహదూర్‌పుర నియోజకవర్గం బిఆర్ఎస్ యూత్ వింగ్ ఇంఛార్జి సాయి కిరణ్ కలిసినప్పటి చిత్రం

**చార్మినార్,మే 31 ప్రభాతవార్త :**
చార్మినార్ వద్ద బిఆర్ఎస్ ఆధ్వర్యంలో జరిగిన నిరసన కార్యక్రమంలో పాల్గొన్న బిఆర్ఎస్ వర్కింగ్ ప్రెశిడెంట్ కె.తారక తారక రామారావును పాతబస్తీ బహదూర్‌పుర నియోజకవర్గం బిఆర్ఎస్ యూత్ వింగ్ ఇంఛార్జీ సాయి కిరణ్‌తో పాటు పలువురు నాయకులు కలిశారు. ఈ సందర్భంగా సాయి కిరణ్ మాట్లాడుతూ రాష్టంలోని కాంగ్రెస్ ప్రభుత్వం అన్ని రంగాలలోను విఫలమైందని తెలిపారు.

## ఎస్ఎస్‌సీ సప్లిమెంట్రీ పరీక్షల సందర్భంగా 144 సెక్షన్

**హైదరాబాద్, మే31, ప్రభాతవార్త:**
పదవతరగతి అడ్వాన్స్‌డ్ సప్లిమెంటరీ పరీక్షలు నిర్వహిస్తున్న సందర్భంగా నగరంలో పలు ప్రాంతాల్లో 144 సెక్షన్ అమలు చేస్తున్నట్లు సైబరాబాద్ కమీషనర్ అవినాష్ మహంతి ప్రకటించారు. పరీక్షా కేంద్రాల వద్ద 200 మీటర్ల దూరంలో 5 మందికి మించి ఉండకుండా తగు జాగ్రత్తలు తీసుకునేందుకు పోలీసులను ఆదేశించారు. జూన్ 3వ తేదీ నుంచి 13వ తేదీ వరకూ పదిరోజుల పాటు ఉదయం 9:30 నుంచి మధ్యాహ్నం 12:30 వరకూ ఉండే పరీక్షా సమయాల్లో ఎటువంటి హింసాత్మక, అసాంఘిక చర్యలూ జరక్కుండా కట్టుదిట్టమైన చర్యలు తీసుకుంటున్నట్లు ఆయన తెలిపారు. ఈ నేపథ్యంలో నగరంలో శాంతిభద్రతలకై తీసుకునే చర్యలలో భాగంగా ఈ నిర్ణయం తీసుకున్నట్లు ఉత్తరువులో పేర్కొన్నారు. కాగా, 144 సెక్షన్‌లో డ్యూటీలో ఉన్న పోలీసులతో పాటు మిలట్రీ ఆఫీసర్లకీ, హోంగార్డులకీ, విద్యాశాఖ ఫ్లైయింగ్ స్క్వాడ్‌లకూ, అంతిమ ఊరేగింపులకూ మాత్రం మినహాయింపులున్నట్లు తెలిపారు. ఈ పదిరోజులు సప్లిమెంటరీ పరీక్షా సమయాల్లో పోలీసు శాఖ నిబంధనను ఉల్లంఘించిన వారిపై సెక్షన్ 144 కింద చర్యలు తీసుకోబడతాయని తెలిపారు.

## యువత క్రీడారంగంలో రాణించాలి



**అత్తాపూర్ మే31,ప్రభాతవార్త :**
యువత క్రీడారంగంలో రాణించాలని ద్వారా ఫౌండేషన్ సభ్యులు పేర్కొన్నారు. శుక్రవారం ద్వారా ఫౌండేషన్ ఆధ్వర్యంలో కిస్మత్‌పూర్‌లో క్రికెంట్ టోర్నమెంట్ నిర్వహించారు. ఈ సందర్భంగా ఫౌండేషన్ సభ్యులు మాట్లాడుతూ....క్రీడాలు మానసికోల్లాసానికి దోహదపడతాయని ప్రతి ఒక్కరూ తప్పకుండా ఆటలు అడాలని అన్నారు. కార్యక్రమంలో క్రీడాకారులు,ఫౌండేషన్ సభ్యులు పాల్గొన్నారు.

## నేడు విద్యుత్ ఉండని ప్రాంతాలు

**చార్మినార్,మే 31 ప్రభాతవార్త :** విద్యుత్ మరమ్మతులు కారణంగా ఈ నెల 1వ తేదీ శనివారం ఉదయం 10.30 నుంచి 12 గంటలు వరకు సుల్తాన్ షాహి ఫీడర్ పరిధిలో,డార్జల్లింగ్ ఫీడర్ పరిధిలో 12 నుంచి 1 గంట వరకు, తలాబ్‌కట్ట,ఎన్ఎస్ కుంట ఫీడర్ల పరిధులలో ఉదయం 10.30 నుంచి మధ్యాహ్నం 1 గంట వరకు,ఛత్రినాక,బాయిస్ టౌన్,జహానుమా ఫీడర్ల పరిధులలో మధ్యాహ్నం 2.30 నుంచి 4.30 గంటలు వరకు,అన్వర్ మిర్చ్,బాబానగర్ ఫీడర్ల పరిధులలో శనివారం ఉదయం 10.30 గంటలు నుంచి మధ్యాహ్నం 1 గంట వరకు,హష్మాబాద్,సిఆర్‌పిఎఫ్ ఫీడర్ల పరిధులలో 2.30గంటలు నుంచి సాయంత్రం 4.30 గంటలు వరకు విద్యుత్ సరఫరాను నిలిపివేయనున్నట్లు విద్యుత్ శాఖ అధికారులు తెలిపారు. బహదూర్‌పుర ఓహెచ్ ఫీడర్ పరిధిలో శనివారం ఉదయం 10.30 నుంచి 12.30 గంటలు వరకు,ఎన్ఎంగూడ ఓహెచ్ ఫీడర్ పరిధిలో 11 నుంచి మధ్యాహ్నం 1 గంట వరకు,ప్రైస్ కాలనీ ఫీడర్ పరిధిలో 2 నుంచి 4.30 గంటలు వరకు విద్యుత్ సరఫరా ఉండదని విద్యుత్ అధికారులు వెల్లడించారు.

# బడి ఈడు పిల్లలందరూ బడిలో ఉండేలా చూడాలి : ఎంపిడివో

**జగదేవ్‌పూర్, మే 31 (ప్రభాతవార్త):** మండలంలోని ప్రతి గ్రామంలో బడీడు పిల్లలు బడిలో ఉండేలా చర్యలు తీసుకోవాలని ఎంపిడిఓ బి.యాదగిరి అన్నారు. శుక్రవారం మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో బడిబాట కార్యక్రమంలో భాగంగా పంచాయతీ కార్యదర్శులకు, అమ్మ ఆదర్శ పాఠశాలల కమిటీ సభ్యులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతి పిల్లవాడు వయసుకు తగ్గ విద్యను అభ్యసించేలా చర్యలు తీసుకోవాలని, గ్రామాల్లో బడిబాట కార్యక్రమంలో భాగంగా కమిటీలను వేసుకొని పిల్లలను బడిలో చేరేవిధంగా అవగాహన కల్పించాలన్నారు. అదేవిధంగా గ్రామాల్లో మొక్కలు నాటేందుకు దాదాపు 90 వేల మొక్కలు సిద్ధంగా ఉన్నాయని, వర్షాలు పడిన వెంటనే మొక్కలు నాటేందుకు గుంతలు తీసి సిద్ధంగా ఉంచుకోవాలని పంచాయతీ కార్యదర్శులకు సూచించారు. ఉపాధి హామీ పథకంలో భాగంగా గ్రామాల్లో కూలీ పని చేసేందుకు ఎక్కువ సంఖ్యలో హాజరయ్యేలా చర్యలు తీసుకోవాలని, ఇంటింటికి ఇంకుడు గుంతలు నిర్మించుకునేందుకు చర్యలు తీసుకోవాలన్నారు. రానున్న వర్షాకాలంలో సీజనల్ వ్యాధులు ప్రభల కుండా గ్రామాల్లో పారిశుద్ధ్యంకై తగు చర్యలు చేపట్టాలని ఆదేశించారు. గ్రామాల్లో రైతులను పండ్ల తోటలు పెంచుటకు ప్రోత్సహిస్తూ వారి నుండి ప్రతిపాదనలు తీసుకొని మంజూరి అయ్యేవిధంగా చూడాలన్నారు. ఈ కార్యక్రమంలో మండల పంచాయతీ అధికారి శ్రీనివాస్‌వర్మ, మండల విద్య కో-ఆర్డినేటర్ మాధవరెడ్డి, అమ్మ ఆదర్శ పాఠశాలల కమిటీ సభ్యులు, పంచాయతీ కార్యదర్శులు, ఉపాధిహామీ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.


మాట్లాడుతున్న ఎంపిడిఓ యాదగిరి

## 3 నుంచి మండలంలో 'బడిబాట'

**కంది, మే 31, ప్రభాతవార్త:** జూన్ 3వ తేదీ నుంచి 19వ తేదీ వరకు బడి బాట కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు మండల విద్యాధికారి తెలిపారు. శుక్రవారం కందిలో మండల అధికారులతో కమిటి ఏర్పాటు చేసి పంచాయితీ కార్యదర్శులు, వివో, అంగన్‌వాడీటీచర్‌లతో సమన్వయ సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఎంఈఓ మాట్లాడుతూ జూన్ 1న గ్రామ పంచాయతీ ప్రత్యేక అధికారి, కార్యదర్శి, ప్రధానోపాధ్యాయులు, అంగన్‌వాడి వర్కర్, మహిళా సంఘాల ఆధ్వర్యంలో గ్రామస్థాయి కమిటీలు ఏర్పాటు చేసుకుని బడిబాట షెడ్యూల్‌ను తయారు చేసుకోవాలని సూచించామన్నారు. 3న విఓలలో సమావేశం ఏర్పాటు చేసి పిల్లలను ప్రభుత్వ పాఠశాలలో చేర్పించడం కోసం ప్రతిజ్ఞ చేయాలన్నారు. 4న ఇంటింటా స్కూల్ వయసు గల పిల్లన్ని పాఠశాలలో నమోద చేయించాలన్నారు. 5 నుంచి 10తేదీ వరకు డోర్ టు డోర్ స్కూల్ వయసు గల పిల్లలను స్కూల్‌లో చేర్పించే కార్యక్రమం చేపట్టనున్నామన్నారు. 11న గ్రామ సభలు ఏర్పాటు చేసి ప్రభుత్వ పాఠశాలల్లో పిల్లలను చేర్పాంచాలి. ప్రభుత్వ పాఠశాలల ఆవశ్యక తెలియచేయాలి. 12న ప్రతి పాఠశాలను పూలతో అలంకరించి, పాఠశాల ఆవరణలో రంగోలి వంటి కార్యక్రమాలు నిర్వహించాలన్నారు. 13న పాఠశాలలో క్విజ్ లాంటి పోటీలు నిర్వహించి పిల్లలను బడికి వచ్చే విధంగా చూడాలన్నారు. 14న సామూహిక అక్షరాభ్యాసం నిర్వహించాలన్నారు. బాల సభను ఉన్నత పాఠశాలలో నిర్వహించాలన్నారు. 15న ఎడ్యూకేషన్ డేను, బాలికల చదువుల దినంగా జరుపుకోవాలన్నారు. 18న క్లాస్ రూలలో డిజిటల్ అవేర్‌నెస్, ప్లాంటేషన్ నిర్వహించాలన్నారు. 19న క్రీడ దినోత్సవంను నిర్వహించాలని ఎంఈఓ సూచించారు. కార్యక్రమంలో మండల పంచాయితీ అధికారి మహేందర్‌రెడ్డి, క్లస్టర్ హెడ్ మాస్టర్‌లు, ఏపిఎం సమత ఐసిడిఎస్ సూపర్‌వైజర్ విశ్వనీత, పంచాయితీ కార్యదర్శులు, గ్రామస్థాయి విఓ అధ్యక్షులు, అంగన్‌వాడి టీచర్లు, సిఆర్‌పిలు పాల్గొన్నారు.


బ్రాహ్మణ సేవా సమాజం సంఘం మండల నూతన కార్యవర్గం

## బ్రాహ్మణ సేవా సమాజం మండల కార్యవర్గం

**న్యాల్‌కల్, మే 31, ప్రభాతవార్త:** బ్రాహ్మణ సేవ సమాజం మండల కార్యవర్గాన్ని శుక్రవారం రేజింతల్ గ్రామ శివారులోని శ్రీసిద్ది వినాయక ఆలయంలో ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఉదయం స్వయంభూవు సిద్ది వినాయకుడికి ప్రత్యేక పూజలు నిర్వహించి బ్రాహ్మణులు సమావేశం అయి నూతనకార్యవర్గాన్ని ఎన్నుకున్నారు. జహీరాబాద్ నియోజకవర్గం బ్రాహ్మణ సేవా సమాజం అధ్యక్షులు రాజ్‌కుమార్ దేశ్‌పాండే, ప్రధాన కార్యదర్శి బాలచందర్ జోషి సమావేశానికి ముఖ్య అతిథులుగా హాజరై నూతన సంఘం మండల అధ్యక్షుడిగా సతీష్‌కుమార్ కులకర్ణి (న్యాల్‌కల్), ప్రధాన కార్యదర్శిగా మోహన్‌రావు జోషి (రేజింతల్)(సిద్దివినాయక ఆలయ ప్రధాన అర్చకులు), గౌరవ అధ్యక్షులుగా గిరీష్‌జోషి(న్యాల్‌కల్), ఉపాధ్యక్షులుగా బి ప్రకాశజోషి(రేజింతల్), నరసింహరావు(కుసునూర్), గౌరవ సలహాదారుగా బడశేషి శ్రీధర్‌రావు(హద్నూర్), శ్రీనివాస్‌రావుపాటిల్(హద్నూర్), శంకర్ రావు కులకర్ణి(రేజింతల్), శివకుమార్ పాటిల్ (మిర్జాపూర్-ఎన్), లక్ష్మణరావు కులకర్ణి(మెటల్‌కుంట), బల్వంత్‌రావు(న్యాల్‌కల్), కార్యనిర్వాహక కార్యదర్శులుగా వినోద్ జోషి(చీకుర్తి), వెంకటేష్ జోషి(రేజింతల్), శ్రావణ్‌కుమార్ (మెటల్ కుంట), ప్రచారకార్యదర్శిగా అభిషేక్ జోషి(రేజింతల్)లను ఏకగ్రీవంగా ఎన్నుకున్నట్లు జహీరాబాద్ సంఘం అధ్యక్షులు రాజ్‌కుమార్ దేశ్‌పాండే తెలిపారు.

## న్యాల్‌కల్ పిహెచ్‌సిలో యాంటీ తంబాకు దినోత్సవం


యాంటీ తంబాకు దినోత్సవాన్ని జరుపుకుంటున్న వైద్య సిబ్బంది

**న్యాల్‌కల్, మే 31, ప్రభాతవార్త:** మండల కేంద్రంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో శుక్రవారం యాంటీ తంబాకు దినోత్సవాన్ని జరుపుకున్నారు. దంబాకును వినియోగిస్తే కలిగే ప్రదాలపై ఫ్లకార్డుల ద్వార ప్రదర్శించారు. ఆరోగ్యంగా ఉండేందుకు తంబాకును వాడొద్దని వైద్యులు డాక్టర్ అమిత్‌రాజ్, డాక్టర్ గణపతి, డాక్టర్ వైశాలిలు పేర్కొన్నారు. కార్యక్రమంలో ఆసుపత్రి సిబ్బంది శివకుమార్, ఉమ తదితరులు పాల్గొన్నారు.

## కాంగ్రెస్ పార్టీ గెలుపు ఖాయం : ఎంపిపి


మాట్లాడుతున్న ఎంపిపి సాయిలు

**మిరుదొడ్డి, మే 31, ప్రభాతవార్త :** జూన్ 4న వెలువడే ఫలితాలలో కాంగ్రెస్ విజయం దుందుభి మోగించడం ఖాయమని ఎంపిపి గజ్జల సాయిలు, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు మద్దెల రాజేశంలు తెలిపారు. శుక్రవారం మండల కేంద్రంలో వారు విలేకరులతో మాట్లాడారు. దేశంలో మెజార్టీ స్థానాలు సాధించి ఇండియా కూటమి అధ్వర్యంలో కాంగ్రెస్ కేంద్రంలో ప్రభుత్వాన్ని ఏర్పాటుచేస్తుందన్నారు. తెలంగాణలోనూ కాంగ్రెస్ పార్టీ మెజార్టీ స్థానాలు సాధిస్తుందన్నారు. సిఎం రేవంత్‌రెడ్డి నాయకత్వంలో ఆరు గ్యారెంటీలు అమలు చేసి తీరుతున్నారని తెలిపారు. అగస్టు 15లోపు రైతులకు రూ.2 లక్షల రుణమాఫీ చేసి తీరుతారని తెలిపారు. వరి ధాన్యం కొనుగోళ్లు, జీలుగా విత్తనాలపై బిఆర్‌ఎస్ నాయకులు చిల్లర రాజకీయాలు చేయడం సరికాదన్నారు.

## మత్స్యకారులు లక్షాధికారులు కావాలి



మాట్లాడుతున్న ఫిషరీస్ సొసైటీ వ్యవస్థాపక రాష్ట్ర అధ్యక్షుడు తిరుపతి

**హుస్నాబాద్, మే 31, ప్రభాతవార్త :** మత్స్యకారులు లక్షాధికారులు కావాలని తెలంగాణ ఫిషరీస్ సొసైటీ వ్యవస్థాపకఅధ్యక్షుడు పిట్టల తిరుపతి అన్నారు. శుక్రవారం హుస్నాబాద్‌లో ప్రకృతి పర్యావరణ సంస్థ ఆధ్వర్యంలో మత్స్య సహకార సంఘాల అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ఫిషరీస్ సొసైటీ వ్యవస్థాపక అధ్యక్షుడు పిట్టల తిరుపతి ముఖ్య అతిథిగా హాజరుకాగా ఉత్పత్తిదారుల సంఘం అధ్యక్షుడు పొన్నబోయిన శ్రీనివాస్ అధ్యక్షత వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మత్స్యకారుల సంక్షేమం కోసం కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు అమలు చేస్తున్న పథకాలను ప్రతీ ఒక్కరు సద్వినియోగం చేసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో ప్రకృతి పర్యావరణ సంస్థ, మత్స్యకార సంఘం నాయకులు నారదాసు ఈశ్వర్, నాయకులు పెండ్యాల ఐలయ్య, రాజయ్య, ఎడల వనేష్, రవిందర్, బాల్‌రాజు, సంపత్‌తో పాటు తదితరులు పాల్గొన్నారు.

## ముదిరాజ్ సంఘం చిన్నకోడూరు గ్రామ కార్యవర్గం

**చిన్నకోడూరు, మే 31, ప్రభాతవార్త :**

చిన్నకోడూరు ముదిరాజ్ సంఘం నూతన కార్యవర్గాన్ని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. చిన్నకోడూరు గ్రామ ముదిరాజ్ సంఘం అధ్యక్షులుగా చెరుకు పెద్దులు, ఉపాధ్యక్షులుగా దొత్తరబోయిన మల్లేశం, ప్రధాన కార్యదర్శులుగా కుందేళ్ల దశరథం, జంగిటి అనందం, కోశాధికారిగా కొరమైన శ్రీనివాస్, ఉప కోశాధికారులుగా అంబటి కనకయ్య, రాగిరి రామచంద్రం, ప్రధాన సలహాదారులుగా పర్కపల్లి కనకయ్య, అంజనేయులు, రాములు, చెరుకు సత్తయ్య, భాస్కర్, బాలయ్య, రాజశేఖర్, యాదగిరి, లింగంలను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు.


నూతన కార్యవర్గం

## విద్యుత్ అంతరాయాలకు సహకరించండి : ఎస్ఈ

**సిద్దిపేట రూరల్, మే 31, ప్రభాతవార్త:**

రైతులకు, పరిశ్రమలకు, గృహ వినియోగాదారులకు, అన్ని రకాల విద్యుత్ వినియోగాదారులకు వర్షాకాలంలో ఎలాంటి విద్యుత్ అంతరాయం లేకుండా సరఫరాను అందించడానికి అవసరమైన చోట ఇటీవల మరమ్మతులు చేయడం జరుగుతుందని అన్ని వర్గాల ప్రజలు సహకరించాలని విద్యుత్‌శాఖ ఎస్ఈ మోహన్‌రెడ్డి కోరారు. సిద్దిపేట జిల్లా కేంద్రంలోని ఎస్ఈ కార్యాలయంలో శుక్రవారం జిల్లా అధికారులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా అయన మాట్లాడుతూ కొన్ని ప్రాంతాలలో స్తంభాలపై ఉన్న విద్యుత్ వైర్లు సాగి ఉన్నాయని కొన్ని స్తంభాల మధ్య దూరం ఎక్కువగా ఉందని అలాంటి వాటిని సరి చేయడానికి మరమ్మత్తులు చేయడంతో విద్యుత్ సరఫరాలో అంతరాయం కలుగుతుందన్నారు. అన్ని వర్గాల వారికి విద్యుత్ అందించడానికి సరిపడే అంత విద్యుత్ ఉందన్నారు. జిల్లా వ్యాప్తంగా మరో 8 ఉప కేంద్రాలు మంజూరు కోసం అంచనాలను పంపించడం జరిగిందన్నారు. ఎక్కువ విద్యుత్ కనెక్షన్లు ఉన్న ట్రాన్స్‌ఫార్మర్‌లో లోడును తగ్గించడానికి అదనపు ట్రాన్స్‌ఫార్మర్ల కోసం ప్రతిపాదనలు పంపించినట్లు తెలిపారు. వర్షాకాలం రావడానికి ముందుగానే తమ సిబ్బంది మరమ్మతులు చేస్తారని మరమ్మత్తుల సమయంలో విద్యుత్ అంతరాయానికి ప్రజలు సహకరించాలన్నారు.

## పారిశుద్ధ్య పనులు పరిశీలించిన మున్సిపల్ చైర్మన్


పారిశుద్ధ్య పనులను పరిశీలిస్తున్న మున్సిపల్ చైర్మన్ ఆనంద్ స్వరూప్‌శెట్కార్

**నారాయణఖేడ్ టౌన్, మే 31, ప్రభాతవార్త:** వర్షాకాలం సమీపిస్తున్న తరుణంలో నారాయణఖేడ్ మున్సిపల్ పరిధిలో పారిశుద్య పనులు ముమ్మరం చేశారు. కార్మికులు కాల్వల్లో పేరుకుపోయిన మురుగు, పెరిగిన పిచ్చిమొక్కలు, పొదల తొలగింపు పనులు నిర్వహిస్తున్న మున్సిపల్ చైర్మన్ ఆనంద్ స్వరూప్ శెట్కార్, మున్సిపల్ పారిశుద్య పర్యవేక్షకులు శ్రీనివాస్‌తో కలిసి పరిశీలించారు. ప్రధానకూడళ్లలో బ్లీచింగ్‌పౌడర్‌ను కార్మికులు చల్లినట్లు చైర్మన్ పేర్కొన్నారు.

## పదవీ విరమణ పొందిన స్వచ్ఛ కార్మికురాలికి సన్మానం


సాయమ్మ దంపతులకు శాలూవాతో సన్మానం చేస్తున్న అశోక్‌గౌడ్

**నర్సాపూర్ మే, 31, ప్రభాతవార్త :** నర్సాపూర్ మున్సిపాలిటీలో స్వచ్ఛ కార్మికురాలు సాయమ్మ శుక్రవారం పదవీ విరమణ చేశారు. ఈ సందర్భంగా మున్సిపాలిటీ కార్యాలయంలో చైర్మన్ దుర్గప్పగారి అశోక్‌గౌడ్ ఆధ్వర్యంలో సాయమ్మ దంపతులకు శాలువాలతో ఘనంగా సన్మానించారు. అనంతరం అశోక్‌గౌడ్ మాట్లాడుతూ, సాయమ్మ ఉద్యోగ నిర్వహణలో స్వచ్ఛ కార్మికురాలిగా మంచి పేరు తెచ్చుకున్నారని అన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షుడు ఆంజనేయులుగౌడ్, ఎంపిపి జ్యోతిసురేశ్ నాయక్, మాజీ ఎంపిపి శ్రీనివాస్‌గౌడ్, బిఆర్‌ఎస్ పట్టణ అధ్యక్షుడు పంబళ్ల బిక్షపతి, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు మల్లేషం, మున్సిపల్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## వార్డుల్లో పర్యటించిన మున్సిపల్ చైర్మన్ అశోక్‌గౌడ్

**నర్సాపూర్ మే 31, ప్రభాతవార్త :**


పలు వార్డులో పర్యటిస్తున్న అశోక్‌గౌడ్ తదితరులు

నర్సాపూర్ మున్సిపల్ పరిధిలోని వార్డుల్లో గురువారం మున్సిపల్ చైర్మన్ దుర్గప్పగారి అశోక్‌గౌడ్ పర్యటించారు. 1వ వార్డు జగన్నాథరావు కాలనీ, హన్మంతాపూర్‌లలో పర్యటించి మురికి కాలువలు, వీధిదీపాలు, మంచినీటి నిర్వహణ, సిసి రోడ్డు పనులను ఆయన పరిశీలించారు. కాలనీవాసులతో, గ్రామస్థులతో మాట్లాడి ఏమైన సమస్యలున్నాయో అని అడిగి తెలుసుకున్నారు. సమస్యలను వెంటనే పరిష్కరించాలని మున్సిపల్ సిబ్బందిని ఆయన ఆదేశించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ అధికారులు, కార్యకర్తలు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.


ఈఓ మోహన్‌రెడ్డి దంపతులను సన్మానిస్తున్న ఆలయ కమిటీ బాధ్యులు

## పదవీ విరమణ ప్రతి ఉద్యోగికి సహజం

### వనదుర్గా భవాని మాత ఆలయ కమిటీ చైర్మన్ సాతెల్లి బాలగౌడ్

**పాపన్నపేట, మే 31, ప్రభాతవార్త:** ప్రభుత్వ ఉద్యోగులకు పదవీ విరమణ సహజమని, ఉద్యోగం సంర్భంగా చేసిన సేవలు కలకాలం నిలుస్తాయని ఏడుపాయల వనదుర్గా భవాని మాత ఆలయ కమిటీ చైర్మన్ సాతెల్లి బాలగౌడ్ అన్నారు. శుక్రవారం ఏడుపాలయ ఆల ఈఓ మోహన్‌రెడ్డి పదవీ విరమణ పొందిన సందర్భంగా ఆలయ ఆవరణలో సన్మాన సభ నిర్వహించి ఘనంగా వీడ్కోలు పలికారు. ఈ సందర్భంగా చైర్మన్ బాలగౌడ్ మాట్లాడుతూ 19 ఆలయాల్లో ఇంచార్జి ఈఓగా సేవలు నిర్వహించి ఉద్యాగ ధర్మాన్ని అంకిత భావంతో నిర్వహించిన మోహన్‌రెడ్డి భక్తులచే మన్ననలు అందుకున్నారని కొనియాడారు. మోహన్‌రెడ్డి సేవలు అభినందనీయమని కొనియాడారు. ఏడుపాయల వనదూర్గ భవాని మాత సన్నిదిలో 6 సంవత్సరాలు ఆలయ ఈఓగా సేవలు అందించే అవకాశం దక్కడం ఆనందంగా ఉందని మోహన్‌రెడ్డి ఆనందం వ్యక్తం చేశారు. కార్యక్రమంలో ఆలయ మాజీ చైర్మన్ నర్సింలు, వెంకటేశ్వర్‌రెడ్డి, ప్రభాకర్‌రెడ్డి, నర్సిలు గౌడ్, ప్రశాంత్‌రెడ్డి, మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు గోవింద్ నాయక్, ఝురాసంగం ఎంపిటిసి సభ్యులు విజయ్‌పాటిల్, పాపన్నపేట ఎంపిటిసి సభ్యులు ఆకుల శ్రీనివాస్, పాలకమండలి సభ్యులు, ఆయా దేవాలయాల సిబ్బంది పాల్గొన్నారు.

## చిల్వర్‌లో పాఠశాల పనులను పరిశీలించిన డిఇవో


చిల్వర్‌ఓ పాఠశాల పనులను పరిశీలిస్తున్న డీఈఓ

**అల్లాదుర్గం, మే 31, ప్రభాతవార్త:** మండలంలోని చిల్వర్ గ్రామంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో కొనసాగుతున్న పనులను అమ్మ ఆదర్శ పాఠశాల పనులను శుక్రవారం జిల్లా విద్యాధికారి రాధా కిషన్ పరిశీలించారు. నిర్మాణ పనులను నాణ్యవంతంగా త్వరిత గతిన పూర్తి అయ్యేలా చూడాలని డిఈఓ రాధా కిషన్ అధికారులను ఆదేశించారు. జూన్ 5వ తేదీ లోపు పనులు పూర్తి చేయాలని సూచించారు. డిఈఓ వెంట ఎంఈఓ బుచ్చ నాయక్, సెక్టోరియల్ సుదర్శన్ మూర్తి, నీలకంఠం, పాఠశాల ప్రధానోపాధ్యాయుల, సిఆర్‌పిలు జనార్ధన్, శంషొద్దీన్, కిషన్, విఓ మంగా పాల్గొన్నారు.

## వైకుంఠరథాన్ని ప్రారంభించిన ఎమ్మెల్యే

**నర్సాపూర్ మే, 31. ప్రభాతవార్త :** శివ్వంపేట జడ్‌పిటీసి పబ్బా మహేశ్ గుప్తా పేదలకు సేవలు అందించడం అభినందనీయమని ఎమ్మెల్యే సునీతా రెడ్డి పేర్కొన్నారు. పబ్బా మహేశ్‌గుప్తా తాత పబ్బ అంజయ్యగుప్త రామమ్మ జ్ఞాపకార్థం శివ్వంపేటలో ఏర్పాటుచేసిన వైకుంఠరథాన్ని నర్సాపూర్ ఎమ్మెల్యే సునీతారెడ్డి ప్రారంబించారు. అనంతరం ఆమె మాట్లాడుతూ మహేశ్‌గుప్తా సొంత నిధులతో వైకుంఠరథాన్ని ఏర్పాటుచేయడం అభినందనీయమన్నారు. పేదల అవసరాల నిమిత్తం వైకుంఠ రథం ఎవరైన స్వర్గస్తులైతే వారి అంతిమయాత్రకు ఎంతగానో ఉపయోగపడుతుందని చెప్పారు. దాత మహేశ్ గుప్తా మాట్లాడుతూ శివ్వంపేటతో పాటు మండలంలోని పేదలకు ఈ వైకుంఠ రథం ఎంతగానో ఉపయోగపడుతుందన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా గ్రంథాలయాల సంస్థ చైర్మన్ చంద్రాగౌడ్, పార్టీ మండల అధ్యక్షులు రాజారమణగౌడ్, శివ్వంపేట తాజా మాజీ సర్పంచ్ పత్రాల శ్రీనివాస్‌గౌడ్, మాజీ ఉప సర్పంచ్ పద్మవెంకటేశ్, గ్రామ కమిటీ అధ్యక్షుడు ముద్దగల్ల లక్ష్మీనరసయ్య, నాయకులు కృష్ణారావు, నర్సింగరావు, నాగేశ్వర్‌రావు, ప్రభాకర్‌రెడ్డి, పెద్దగొట్టిముక్ల ఉప సర్పంచ్ నవీన్, బిసి సెల్ అధ్యక్షులు శ్రీనివాస్‌గౌడ్, ఎంపిటిసి నువ్వుల దశరథ, మగ్ధుంపూర్ సర్పంచ్ సోముఅశోక్, చిన్నగొట్టిముక్ల పాపయ్య, రాజేందర్‌నాయక్ వివిధ గ్రామాల సర్పంచ్‌లు, వార్డు సభ్యులు పిజిఎం యువసేన సభ్యులు శివ్వంపేట గ్రామస్థులు పాల్గొన్నారు.

## రైతు ఫిర్యాదుతో ఎరువుల దుకాణంలో సోదాలు

**కొడంగల్, మే 31ప్రభాతవార్త**

గడువు ముగిసిన విత్తనాలు విక్రయించారని రైతు శంకర్‌నాయక్ పోలీసులకు ఫిర్యాదు చేయడంతో వ్యవసాయశాఖ అధికారులు, పోలీసులు పట్టణంలోని ప్రముఖ విత్తనాలు, ఎరువుల దుకాణంలో సోదాలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఏడీఏ శంకర్‌నాయక్ మాట్లాడుతు గడువు ముగిసిన విత్తనాల విక్రయంపై రైతు తెలిపిన విషయం వాస్తవమేనన్నారు. పట్టణంలోని ఓ ం ట్రేడింగ్ కంపెనీలో గడువు ముగిసిన కంది విత్తనాలు 10 కేజీలు లభ్యమైయ్యాయన్నారు. విత్తనాలతో పాటు రికార్డులు, ఇతర విత్తనాలు గోదాంలో పరిశీలించడం జరిగిందని తెలిపారు. గడువు ముగిసిన విత్తనాలను తీసుకొని పోలీస్‌స్టేషన్‌లో పెట్టడం జరిగిందన్నారు. గడువు ముగిసిన విత్తనాలు విక్రయించినందుకు చట్టపరమైన చర్యలు తీసుకుంటామని తెలిపారు. నివేదికను జిల్లా ఉన్నతాధికారులకు పంపించినట్లు ఏడీఏ వివరించారు. దుకాణంలో సోదాలు నిర్వహిస్తున్న సమయంలో వ్యవసాయ అధికారిని లావణ్య, ఎస్సై భరత్‌రెడ్డి తదితరులున్నారు.


ఉద్యోగులను సన్మానించి ప్రశంసాపత్రం అందజేసిన దృశ్యం

## ఉత్తమ ఉద్యోగులకు ఘనంగా సన్మానం

**గజ్వేల్ టౌన్, మే 31 (ప్రభాతవార్త):** గజ్వేల్-ప్రజ్ఞాపూర్ ఆర్టీసీ డిపోలో ఆదర్శ ఉత్తమ ఉద్యోగులను శుక్రవారం ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా డివైఆర్‌ఎం దైవాదీనం, డిపో మేనేజర్ సురేఖలు ఉత్తమ సేవలు అందించిన ఉద్యోగులకు అవార్డులు ప్రశంసా పత్రాలు అందజేశారు. ఈ కార్యక్రమంలో సహాయక మేనేజర్లు బాబునాయక్, జమీల్, ఎంసి జయకుమార్, డ్రైవర్లు ఎస్‌కె.మీరా, బాల్‌రెడ్డి, సలీం, టి.ఆంజనేయులు, డి.బాలయ్య, కండక్టర్లు వాలియా, పిఎస్.రాణి, రజిత, శ్రీనివాస్, నాగేందర్, ఎంఎఫ్ సెక్షన్ ఎస్‌డి అమీనుద్దీన్, ఏ.వెంకటేశం, రహీం, రాజీవుద్దీన్, శివకుమార్ తదితరులు పాల్గొన్నారు.

## అవార్డు అందుకున్న శారద


గంప నాగేశ్వర్‌రావు చేతుల మీదుగా అవార్డు అందుకుంటున్న శారద

**నారాయణఖేడ్, మే 31 ప్రభాతవార్త:** ఇంపాక్ట్ ఫౌండేషన్ నిర్వహించిన ఆన్‌లైన్ శిక్షణలో నారాయణఖేడ్ పట్టణానికి చెందిన పబ్బతి శారద హైదరాబాద్‌లో ఇంఫాక్ట్ ఫౌండేషన్ నిర్వహించిన ట్రైనింగ్‌లో శిక్షణ పొంది ఇంఫాక్ట్ ఫౌండేషన్ ఛైర్మన్ గంప నాగేశ్వర్‌రావు చేతుల మీదుగా అవార్డు అందుకున్నారు. నెలరోజులపాటు ఆన్‌లైన్ శిక్షణ ఇవ్వడం జరిగిందని తెలిపారు. ఈ శిక్షణలో వ్యక్తిత్వ వికాస నిపుణులతో ట్రైనింగ్ ఇవ్వడంజరిగిందని తెలిపారు. కార్యక్రమంలో ఎగ్జిక్యూటీవ్ డైరెక్టర్లు కె.రాంచంద్రుడు, కె.మాధవి, మెంటర్స్ ఐ.రమేష్, రాజేష్, కైలాస్, శ్రీధర్, శ్వేత, ఆదిలక్ష్మి, పాల్గొన్నారు.

## రైతులకు అందుబాటులో జీలుగ విత్తనాలు

**మర్పుక్, మే 31 (ప్రభాతవార్త):** మర్పుక్ మండలం గణేష్‌పల్లి రైతు సేవా కేంద్రంలో జీలుగ విత్తనాలు రాయితీపై రైతులకు అందించడానికి అందుబాటులో ఉంచడం జరిగిందని మండల వ్యవసాయాధికారి టి. నాగేందర్‌రెడ్డి పేర్కొన్నారు. శుక్రవారం గణేష్‌పల్లి ఆగ్రోస్ రైతు సేవా కేంద్రం వద్ద రైతులకు రాయితీపై జీలుగ విత్తనాలను అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జీలుగ వేయడం వల్ల ఎకరానికి 10 టన్నుల పచ్చిరొట్ట లభిస్తుందని, 60 కిలోల నత్రజని, 15 కిలోల భాస్వరం, 50 కిలోల పోటాష్ భూమిలో కలుస్తుందన్నారు. అలాగే భూమి భౌతిక స్థితి మెరుగుపడి గుల్లగా మారి భూమిలోకి నీరు ఇంకే గుణం పెరుగుతుందన్నారు. నేలలో సేంద్రియ పదార్థం వేయడం వల్ల సూక్ష్మ జీవులు వృద్ధిచెంది జీవ రసాయనిక చర్యల వల్ల నేల సారం పెరగడమే కాకుండా నేల సంపూర్ణ ఆరోగ్యాన్ని పెంచుకుంటుందన్నారు. భూమిలో రసాయన ఎరువులు వేసినప్పుడు వాటి లభ్యత పెరగడానికి హరిత ఎరువులు ఉపయోగపడతాయని, కలుపు మొక్కలు పెరగకుండా నివారించవచ్చని తెలిపారు. చౌడు భూముల పునరుద్దరణకు ఉపయోగపడతాయని తెలిపారు.

## 3న మండల సర్వసభ్య సమావేశం

**మనూర్, మే 31, ప్రభాతవార్త:** జూన్ 3వ తేదీన మండల సాధారణ సర్వసభ్య సమావేశాన్ని ఎంపిపి అధ్యక్షులు అధ్యక్షతన నిర్వహిస్తున్నట్లు ఎంపిడిఓ అలివేలు మంగమ్మ పేర్కొన్నారు. మండల పరిషత్ కార్యాలయంలో ఎంపిపి అధ్యక్షులు అధ్యక్షతన ఉదయం 11 గంటలకు జరిగే సమావేశానికి సభ్యులు, అధికారులు హాజరు కావాలని ఎంపిడిఓ సూచించారు.

## తెలంగాణ రాజముద్రలో చార్మినార్‌ను తొలగించొద్దు

**నారాయణఖేడ్ టౌన్, మే 31, ప్రభాతవార్త:** తెలంగాణ రాజముద్రలో కాకతీయ తోరణం, చార్మినార్‌లను తొలగించాలనే కాంగ్రెస్ ప్రభుత్వ నిర్ణయం సరికాదని ఉద్యమకారుడు, బిఆర్‌ఎస్ మండల అధ్యక్షులు డి సంజీవరావుపాటిల్ అన్నారు. గొప్పగా చరిత్రఉన్న చిహ్నం కళలో రణం అని ఒకప్పుడు వరంగల్ ప్రాంతాన్ని పాలించిన కాకతీయులు ఆ ప్రాంత సర్వతోముఖాభివృద్దిక దోడ్పాటును అందించారని గుర్తు చేశారు. హైదరాబాద్‌కే తలమానికంగా, తెలంగాణ వైభవానికి ప్రతీకగా ఉన్న చార్మినార్‌ను తొలగించవద్దని కాంగ్రెస్ ప్రభుత్వాన్ని కోరారు.

## ఎరువుల దుకాణాన్ని తనిఖీ చేసిన అధికారులు

**న్యాల్‌కల్, మే 31, ప్రభాతవార్త:** మండల కేంద్రంతోపాటు ముంగి, గంగ్వార్ గ్రామాల్లోని ఎరువుల, విత్తనాల దుకాణాలను శుక్రవారం మండల వ్యవసాయాధికారి లావణ్య ఆధ్వర్యంలో తహసీల్దార్ భూపాల్, ఎస్ఐ రామానాయుడు ఆకస్మిక దాడులు నిర్వహించారు. దుకాణాల్లోని రికార్డులను పరిశీలించి డీలర్‌లకు పలు సూచనలు చేశారు. రైతులకు ఎరువులు, విత్తనాలు, మందులు అమ్మితే రశీదులు అందచేయాలని సూచించారు అధిక ధరలకు ఎరువులు, విత్తనాలు, మందులు అమ్మితే చర్యలు తప్పవని హెచ్చరించారు.

## నకిలీ విత్తనాలు అమ్మితే కఠిన చర్యలు : ఎడిఎ

**చిన్నకోడూరు, మే 31, ప్రభాతవార్త :** రైతులకు నకిలీ విత్తనాలు అమ్మితే కఠిన చర్యలు తప్పవని సిద్దిపేట ఎడిఎ వై.పద్మ అన్నారు. శుక్రవారం మండల కేంద్రంలో వ్యవసాయాధికారి జయంత్‌తో కలిసి పలు ఫర్టిలైజర్ షాపులను తనిఖీచేసి రికార్డులను పరిశీలించారు. లూజుగా ఉన్న సంచుల విత్తనాలను రైతులకు అమ్మవొద్దన్నారు. విత్తనాలు, ఎరువులు రైతులు కొనుగోలు చేసే సమయంలో రశీదు తీసుకొని పంటకాలం పూర్తయ్యేవరకు భద్రపర్చుకోవాలన్నారు. ప్రభుత్వ అనుమతులు లేకుండా విత్తనాలు అమ్మితే చర్యలు తప్పవన్నారు. రైతులకు సరిపడా విత్తనాలు అందుబాటులో ఉన్నాయన్నారు.

## బాధితుడికి ఆర్థిక సహాయం అందజేత

**నర్సాపూర్ మే, 31. ప్రభాతవార్త :** శివ్వంపేటకు చెందిన కిచనోళ్ల వినయ్‌కు ప్రమాదవశాత్తున రోడ్డు ప్రమాదంలో కాలు విరిగిపోయింది. దీంతో బాధితుడు వినయ్‌కి ప్రముఖ సంఘ సేవకులు, శివ్వంపేట జడ్‌పిటీసీ పబ్బా మహేశ్‌గుప్త రూ. 5000 వేల శివ్వంపేట తాజా మాజీ సర్పంచ్ పత్రాల శ్రీనివాస్‌గౌడ్ ద్వారా అందజేశారు. ఈ కార్యక్రమంలో వార్డు సభ్యులు వంజరి కొండల్, కుంట రాజు, కోవూరి వెంకటేశ్, గ్రామ కమిటీ అధ్యక్షులు ముద్దగల్ల లక్ష్మీనర్సయ్య, టిఆర్‌ఎస్ నాయకులు బాసంపల్లి రామాగౌడ్, దొడ్డె అశోక్, పంబళ్ల భూమేశ్, చింతకింది బిక్షపతి, పోచయ్య, పెద్దకోళ్ల ప్రశాంత్, కిచనోళ్ల వంశీ తదితరులు పాల్గొన్నారు.

## అంజిరెడ్డి మృతదేహానికి ఎమ్మెల్యే నివాళులు

**నిజాంపేట (ఖేడ్), మే 31 ప్రభాతవార్త:** నిజాంపేట మండలం బాచేపల్లి గ్రామానికి చెందిన బిఆర్‌ఎస్ పార్టీ నాయకులు పట్లోళ్ల అంజిరెడ్డి మృతదేహానికి మాజీ ఎమ్మెల్యే భూపాల్‌రెడ్డి నివాళులర్పించి కుటుంబ సభ్యులను పరామర్శించారు. అయనతో పాటు పీఎసీఎస్ ఛైర్మన్ సంగారెడ్డి, మాజీ వైస్ ఎంపీపీ అంజిరెడ్డి, నాయకులు వెంకట్‌రెడ్డి, సంగారెడ్డి, సాయిరెడ్డి, కిష్టారెడ్డి, బాల్‌రెడ్డి, హన్మంతురెడ్డి, సంగమేష్, తదితరులు ఉన్నారు.


కుటుంబ సభ్యులను పరామర్శిస్తున్న మాజీ ఎమ్మెల్యే ఎం.భూపాల్‌రెడ్డి